RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 199 శుక్రవారం 14 - 02 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మస్క్ జీవితమంతా అభద్రతా భావమే



'బహుశా మస్క్ జీవితమంతా అభద్రతా భావమే ఉండవచ్చు. ఆయనను చూస్తుంటే నాకు జాలి కలుగుతోంది.

చాట్‌జీపీటీ మాతృ సంస్థ 'ఓపెన్ ఏఐ' సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ .. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ల మధ్య కొంతకాలంగా మిగతా 2లో

## ఆ సమయానికి బందీలను విడుదల చేయాలి.. లేదంటే



హమాస్‌కు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వార్నింగ్ ఇచ్చారు.

హమాస్‌కు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ బందీలను ఈ శనివారం మధ్యాహ్నం లోపు విడుదల చేయాలని అల్టిమేటం జారీ చేశారు. మిగతా 2లో

## ఏఐకి నాలుగు సూత్రాలు




కృత్రిమ మేధ అభివృద్ధి, సమర్థ వినియోగానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ రోడ్ మ్యాప్

సమాజానికి ప్రయోజనకరంగా ఉండేలా ఏఐని వినియోగించుకోవాలి.. ఒక్కో దేశంలో ఒక్కోలా నిబంధనలు, నియంత్రణలు ఉంటే.. ఏఐ అభివృద్ధికి ఆటంకమే

పారిస్: ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ పరిజ్ఞానం అభివృద్ధి, సమర్థ వినియోగం కోసం నాలుగు సూత్రాలను అనుసరించాలని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సూచించారు. మిగతా 2లో

## రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా 2025 -26 బడ్జెట్

రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా మంత్రులు, కార్యదర్శుల సమావేశమన్న మంత్రి పార్థసారథి

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యమని వెల్లడి

ఫైళ్ల క్లియరెన్సును వేగవంతం చేయాలని ఆదేశించారన్న మంత్రి

ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు.




రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను అనుసరించి 15 శాతం వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటువంటి చర్యలు చేపట్టాలో మేధోమథనాన్ని తీవ్రతరం చేసి పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని మిగతా 2లో

## మే నెలాఖరుకల్లా.. నర్మెట్ట ఆయిల్‌పాం ఫ్యాక్టరీ మొదలవ్వాలి



అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల

సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పాం ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తిచేసి, మే నెలాఖరు నాటికి ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్ : సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పాం ఫ్యాక్టరీ మిగతా 2లో

## భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

**14వ ఇండియా ఫ్రాన్స్ సీఈవో ఫోరంలో మోదీ ప్రసంగించారు.**

2047 నాటికి దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నేపథ్యంలో.. భారత్‌లో వ్యాపారాల పెరుగుదలకు ఆస్కారం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'మీరంతా ఆవిష్కరణ, సహకార, సమీకృత మంత్రంతో పనిచేయడం నేను చూస్తున్నా. మీరు భారత్- ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సైతం బలోపేతం చేస్తున్నారు.

"మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్"ని ప్రోత్సహిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు.



2047 నాటికి దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నేపథ్యంలో.. భారత్‌లో వ్యాపారాల మిగతా 2లో

## అబద్ధాలలో హరీష్ రావును మించిన వారు లేరు



- అబద్ధాలు ఆడటంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావును మించిన వారు ఎవరూ లేరని ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ విమర్శించారు.
- రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఓ రైతుకు వచ్చిన రైతు భరోసా డబ్బుల వివాదంపై హరీష్ రావు చేసిన ట్వీట్ కు ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు.

అబద్ధాలు ఆడటంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావును మించిన వారు ఎవరూ లేరని మిగతా 2లో

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్

గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్ ప్రారంభం

క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన సీఎం

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ




సెంటర్ ఏర్పాటుకు సంస్థ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయి : క్యాంపస్ ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉందని అన్నారు. మిగతా 2లో

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే



ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ 42 శాతానికి పెంచుతామని ప్రకటించిందని..ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

## ఈడీ విచారణ జరిపించాల్సిందే



- మార్గదర్శిపై లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి
- దేశంలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణమైన మార్గదర్శి కుంభకోణంపై ఈడీ విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణమైన మార్గదర్శి కుంభకోణంపై ఈడీ విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. లోక్‌సభ వేదికగా మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తమపై అనవసర ఆరోపణలు మిగతా 2లో

## మహా కుంభమేలాగా మారిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర

**వన దేవతల ప్రాంగణంలో పోటెత్తిన భక్తజనం**

**తల్లి మమ్మల్ని చల్లగా దీవించుమని వనదేవతలను వేడుకుంటున్నా భక్తులు**



**ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ :** ఫిబ్రవరి 13: ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం వనదేవతలు సమ్మక్క – సారలమ్మ మినీ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ జాతర కొనసాగుతుంది. రెండేళ్లకోసారి మహా జాతర జరుగుతుండగా మధ్యలోనే ఈ చిన్ని జాతరను నిర్వహించడం ఆనవాయితి గత యేడాది మహా జాతర జరిగింది. మళ్ళీ 2016 లో ఈ మహా జాతర నిర్వహించనున్నారు. మినీ జాతర ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరుగుతుంది. గిరిజన సంప్రదాయ ప్రకారం మండ మెలిగే పండగ తో మినీ జాతర ప్రాంభమైంది. మినీ జాతర చరిత్ర పూర్వం మేడారం కన్నెపల్లి లో సమ్మక్క సారాలమ్మ ఆలయాల స్థానం లో గుడిసెలు ఉండేవి మాఘ శుద్ధ పౌర్ణమి వారం రోజుల ముందు వచ్చే బుధవారం గిరిజనులు పాత గుడిసెలను తొలగించి కొత్త వాటిని నిర్మిమించి భక్తి శ్రద్ధ లతో మండ మెలిగే పండగను నిర్వహించేవారు. ఆ తర్వాత పౌర్ణమికి మహా జాతర నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తదుపరి మాఘ శుద్ధ పౌర్ణమికి రోజు గిరిజనులు జాతరకు బదులుగా కేవలం మండ మెలిగే పండగను నిర్వహించేవారు. ఈ పండగలో వన దేవతలకు శాంతి పూజలు చేసేవారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు మహా జాతర సమయంలో రాలేని వారు ఈ జాతరకు వచ్చే వారు ఈ విధంగా మండ మెలిగే పండగ చిన్న జాతర గా మారింది. ఈ యేడాది సుమారుగా 10 లక్షల మంది భక్తులు జాతరకు వస్తారని అంచనా. మిగతా 2లో

## ఏపీలో పెట్టుబడులకు.. సిఫీ రెడీ!



- ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన సిఫీ సీఎండీ రాజు వేగేశ్న
- ఏపీలో పెట్టుబడులపై ఇరువురి మధ్య చర్చ
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు వివరించిన లోకేశ్
- సానుకూలంగా స్పందించిన రాజు వేగేశ్న
- విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఆసక్తి

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఫీ టెక్నాలజీస్ చైర్మన్?అండ్ మ్యానేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్నను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ ను రాజు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఫీ టెక్నాలజీస్ సంస్థ దేశంలో ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒక్కటిగా ఉందని, దేశంలోని వివిధ నగరాల్లో ఉన్న మిగతా 2లో

# ఏపీలో త్వరలో 'హ్యాపీ సండే'



తర్వాత క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పట్టకూడదన్నారు. మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో చంద్రబాబు ముగింపు ప్రసంగం ఇస్తూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆర్థికేతర ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి రేటు సాధించగలిగితేనే అనుకున్న లక్ష్యాలు సాధించగలమని, ఆ దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. గ్రీవెన్స్ ఏ శాఖలో, ఏ విభాగంలో ఎక్కువ వస్తే ఆ విభాగం సరిగా పని చేయనట్టే అర్థమని చంద్రబాబు పేర్కొన్నారు. రెవెన్యూ విభాగంలో అర్జీలు ఎక్కువ వస్తున్నాయని, దీనికి గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలే కారణమని విమర్శించారు. ప్రజల సంతృప్తి స్థాయిని అన్ని అవకాశాల ద్వారా పెంచాలని సూచించారు. వారికి ఆమోదయోగ్యంగా ఉండేలా మనం పాలన సాగించాలని అన్నారు. 'మిషన్ కర్మయోగి' ద్వారా శిక్షణ ఇవ్వడం వల్ల పనితీరు మరింత పెరుగుతుందని, వాట్సాప్ గవర్నెన్స్‌లోనూ అందరూ ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి అన్ని సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ప్రకారం ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యంతో ముందుకెళ్లాలని చంద్రబాబు కోరారు. ప్రతి ఐఏఎస్ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా త్వరలో విడుదల చేస్తామని సూచించారు. అధికారులందరూ గ్రామస్థాయికి వెళ్లి పర్యటించాలన్నారు. మార్చి లోపు కేంద్రం నుంచి ఎన్ని నిధులు రాబట్టుకోవచ్చో అన్నీ రాబట్టుకోవాలని, ఉగాది రోజున 'పీ4' కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. 'హ్యాపీ సండే' కూడా ప్రారంభిస్తామని, మనుషుల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఇందుకోసం గైడ్‌లైన్స్ రూపొందించాలని ఆదేశించారు. మనం చేసే మంచి పనులతోనే సంతోషం కలుగుతుందని, కష్టపడి పని చేసినందువల్ల చాలా విభాగాల్లో ఫలితాలు కనబడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 16,247 టీచర్ పోస్టుల భర్తీకి మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. జూన్ నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. జీఓ 117కు ప్రత్యామ్నాయం తీసుకొస్తామని పేర్కొంది. గతంలో టీచర్లకు 45 రకాల యాప్ లు ఉండేవని, వాటన్నింటినీ కలిపి ఒకే యాప్ గా మార్చేశామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అలాగే త్వరలో టీచర్ల బదిలీల చట్టం తేనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిల్లు పెడతారని ఆయన చెప్పారు. వీసీల నియామకం పూర్తయ్యాక అన్ని విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం అమలు చేస్తామన్నారు. ఇక మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న విద్యాశాఖ.. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా జాగ్రత్త పడుతోంది. కాగా, 16,247 ఉపాధ్యాయ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ)- 7,725, సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ)- 6,371, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ)- 1,781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ)- 286, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ)- 132, ప్రిన్సిపాల్స్- 52 పోస్టులు ఉన్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. విశాఖపట్నానికి చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృషి చేశారు. తమను ఆదుకుని, న్యాయం చేసినందుకు మంత్రి అచ్చెన్నాయుడుకు, ప్రభుత్వానికి డిప్యూటీ తహసీల్దార్ అనూష కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీని గాడిలో పెడుతున్న సీఎం చంద్రబాబు

కాగా.. వైసీపీ పాలనలో గతి తప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పగ్గాలు చేపట్టిన కొద్దీ రోజుల్లోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేశారు. పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక, అన్నక్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, మెగా డీఎస్సీ, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు వంటి హామీలను నెరవేర్చి శభాష్ అనిపించుకుంది. త్వరలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు కానుంది. మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. దీంతో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మస్క్ జీవితమంతా అభద్రతా భావమే

విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే.'బహుశా మస్క్ జీవితమంతా అభద్రతా భావమే ఉండవచ్చు. ఆయనను చూస్తుంటే నాకు జాలి కలుగుతోంది. ఆయన సంతోషంగా ఉండే వ్యక్తి అని అనుకోవడం లేదు. అతను మా వేగాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాడు' అని శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు.ఇటీవల మస్క్ ఓపెన్ ఏఐ కు భారీ ఆఫర్ ఇచ్చారు. 97.4 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.8.5లక్షల కోట్లు)కు ఆ సంస్థను కొనుగోలు చేస్తానంటూ మస్క్‌తో పాటు ఆయన ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ అధికారికంగా ప్రతిపాదించినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. "ఓపెన్ ఏఐని పూర్తిగా లాభాపేక్ష గల కంపెనీగా మార్చాలని శామ్ ఆల్ట్‌మన్, ఆయన బోర్డు కోరుకుంటే.. అందుకు మేం సిద్ధం. దానిపై నియంత్రణను వదులుకునేందుకు వారికి మా ఛారిటీ తగిన పరిహారం చెల్లిస్తుంది" అని మస్క్ న్యాయవాది చెప్పినట్లు అందులోని సారాంశం.మస్క్ ఆఫర్‌ను శామ్ ఆల్ట్‌మన్ తిరస్కరించడంతో పాటు.. అవసరమైతే 'ఎక్స్'నే కొనుగోలు చేస్తానంటూ బదులిచ్చారు. "మీ ఆఫర్‌కు నో. మీరు కోరుకుంటే ఎక్స్‌ను 9.47 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.85వేల కోట్లు) కొనుగోలు చేస్తాం" అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. దీనికి మస్క్ స్పందిస్తూ.. 'మోసగాడు' అంటూ శామ్‌పై విమర్శలు చేశారు.

## ఆ సమయానికి బందీలను విడుదల చేయాలి.. లేదంటే

లేదంటే గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి ముగింపు పలుకుతామని హెచ్చరించారు. బందీల విడుదలను ఆపితే హమాస్ ను పూర్తిగా తుడిచిపెట్టేవరకు తమ బలగాలు పోరాడతాయని తెలిపారు. ఈ మేరకు ఆయన వీడియో విడుదల చేశారు.ఫిబ్రవరి 15న మరింత మంది బందీలను విడుదల చేయాలని హమాస్ తొలుత నిర్ణయించింది. కానీ, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, అందువల్ల బందీల విడుదలను ఆపేస్తామని హమాస్ స్పష్టం చేసింది. అంతేకాకుండా పాలస్తీనా పౌరులను గాజాలోకి రాకుండా ఆలస్యం చేస్తోందని, స్ట్రిప్‌లోకి ప్రవేశించకుండా మానవతా సాయాన్ని నిలిపివేసిందని ఆ సంస్థ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే హమాస్‌ను నెతన్యాహు హెచ్చరించారు. గాజా లోపల, వెలుపల బలగాలను సమీకరించాలని ఐడీఎఫ్‌ను ఆదేశించినట్లు నెతన్యాహు పేర్కొన్నారు.రెండోసారి కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హమాస్ తన చెరలో ఉన్న బందీలను విడుదల చేస్తుండగా, ప్రతిగా తమ జైళ్లలో ఉన్న పాలస్తీనా పౌరులను ఇజ్రాయెల్ విడుదల చేస్తోంది. ఇప్పటివరకు హమాస్ తన తాజా ఒప్పందంలో భాగంగా మొత్తం 21 మంది ఇజ్రాయెల్ వాసులను విడుదల చేసింది. అయితే, బందీల విడుదల ఆలస్యంపై అమెరికా అధ్యక్షుడు హమాస్‌కు డెడ్‌లైన్ విధించారు. శనివారం నాటికి బందీలందరినీ విడుదల చేయకపోతే.. నరకం చూపిస్తానంటూ హమాస్‌ను హెచ్చరించారు

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా 2025 -26 బడ్జెట్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్దేశించే విధంగా, రాష్ట్రాభివృద్ధిని ఒక దిక్సూచిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్సు వేగవంతం చేయాలని, ఫైనాన్స్‌కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాన్సుకు సంబంధించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ నెలాఖరులోగా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓప్పిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించవద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారని చెప్పారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జిఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరును ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఇంకా రెవెన్యూ, హోం, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్ విభాగాల్లో పెండింగ్ లో నున్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. పెన్షన్ పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు, దేవాలయ సేవలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకొని, పనితీరును మెరుగుపర్చుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారని తెలిపారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్) విధానాన్ని రాష్ట్రంలోని అన్ని శాఖలు ఈ నెలఖారులోగా అవలంబించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. దాదాపు రూ.50 కోట్ల పైబడిన ప్రాజక్టులను క్షుణ్ణంగా ట్రాక్ చేస్తూ, ఆ ప్రాజెక్టుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ క్రింద ప్రస్తుతానికి దేవాదాయ, రెవిన్యూ, ఇంధన, ఏపీఎస్ ఆర్టీసీ, అన్న క్యాంటీన్, పీజీఆర్ఎస్, సీడీఎంఏ తదితర ఏడు శాఖలకు సంబంధించి 158 సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని, మిగిలిన శాఖలకు సంబంధించి మరో 500లకు పైగా సేవలను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల కోరికలు, డిమాండ్లు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు కూడా ఈ వాట్సప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# ఏఐకి నాలుగు సూత్రాలు

ఆ నాలుగు అంశాలలో ముందడుగు పడేందుకు పబ్లిక్ పాలసీ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈ మేరకు ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జరుగుతున్న ఏఐ యాక్షన్ సదస్సులో ఏఐ అభివృద్ధి, విస్తరణకు సంబంధించి రోడ్‌మ్యాప్‌ను సూచించారు. ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాలు దేశాల్లో భిన్నమైన నిబంధనలు, ఆంక్షలు ఉంటే.. ఏఐ అభివృద్ధికి ఆటంకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం డేటాను ప్రాసెస్ చేసేందుకు అయ్యే ఖర్చు 97 శాతం దిగివచ్చిందని, ఇది కృత్రిమ మేధ అభివృద్ధికి అద్భుతమైన ఊతమిస్తుందని సుందర్ పిచాయ్ తెలిపారు. ఇది ఏఐ ఆవిష్కరణల స్వర్ణయుగమని, సమాజానికి ప్రయోజనకరంగా ఉండే ఏఐ ఆవిష్కరణల కోసం ప్రభుత్వాలు, సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సదస్సులో సుందర్ పిచాయ్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే… "కృత్రిమ మేధ, దాని అప్లికేషన్ల గురించి నేను ఆశాజనకంగా ఉన్నాను. ప్రతి ఒక్కరికీ, ప్రతిచోటా టెక్నాలజీతో ప్రయోజనం పొందేందుకు, జీవితాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుంది. నేను భారత్‌లోని చెన్నైలో పెరిగాను. అప్పట్లో ప్రతి కొత్త టెక్నాలజీ ఇంటి వద్దకు చేరుకోవడానికి కొంత సమయం పట్టేది. అందులో రోటరీ ఫోన్ కూడా ఒకటి. దానికోసం మేం ఐదేళ్లు నిరీక్షించాల్సి వచ్చింది. కానీ తర్వాత ఆ ఫోన్ మా జీవితాలను మార్చేసింది. అప్పట్లో మా అమ్మకు చేసిన రక్త పరీక్షల ఫలితాలు తెలుసుకోవడానికి నేను నాలుగు గంటల పా టు ప్రయాణం చేయాల్సి వచ్చేది. కొన్నిసార్లు అంతదూరం వెళ్లినా.. 'రిపోర్ట్ సిద్ధంగా లేదు. రేపు రండి'అని ఆస్పత్రివాళ్లు చెప్పేవారు. అదే ఫోన్ వచ్చాక.. కేవలం ఒక్క కాల్‌తో పని అయిపోయింది

## ఈడీ విచారణ జరిపించాల్సిందే: ఎంపీ మిథున్‌రెడ్డి

చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రమేష్ సివిల్ కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబుతో మాట్లాడుకోవాలే తప్ప తమపై ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. సీఎం రమేష్ బీజేపీలో ఉన్న టీడీపీ కోవర్టు అని, ఆయన బీజేపీ కోసం పనిచేయడం లేదని చెప్పారు.మంగళవారం లోక్‌సభ జీరో అవర్‌లో బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన ప్రసంగానికి ఎంపీ మిథున్‌రెడ్డి అడ్డుపడ్డారు. సీఎం రమేష్ అస్పష్టమైన ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. అంతకుముందు సీఎం రమేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో మద్యం పాలసీని 2019-2024 మధ్య మార్చారన్నారు. మద్యం ప్రైవేట్ షాపుల నుంచి ప్రభుత్వ షాపుల వైపు మళ్లిందని, ఐదేళ్లలో మొత్తం రూ.లక్షకోట్ల అమ్మకాలు జరిగాయని చెప్పారు. ఈ లావాదేవీలన్నీ నగదు ద్వారానే జరిగాయని, ఒక్క డిజిటల్ చెల్లింపు లేదని ఆరోపించారు. అన్ని మద్యం షాపుల ఉద్యోగులు కాంట్రాక్ట్ ప్రాతిపదికనే ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం రూ.30 వేలకోట్ల మద్యం కుంభకోణం చేసిందని ఆరోపించారు. ఇది రూ.2,500 కోట్ల ఢిల్లీ మద్యం కుంభకోణం కంటే 10 రెట్లు పెద్ద కుంభకోణమన్నారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి సీఎం రమేష్ వైఖరిపై మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే ప్రతీకారంగా బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తమపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మిథున్‌రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు.

# ఏపీలో పెట్టుబడులకు.. సిఫీ రెడీ!

అనేక కంపెనీలు, బ్యాంకులతో సహా నార్త్ అమెరికా, యునైటెడ్ కింగ్డమ్ మరియు సింగపూర్ లోని వివిధ కంపెనీలకు సిఫీ డేటా సర్వీసెస్ అందిస్తుందని మంత్రి లోకేష్ వివరించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాల గురించి ఆయన లోకేష్ తో చర్చించారు. విశాఖపట్నం లో మెగా డేటా సెంటర్ మరియు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రస్తుతం ఉన్న అవకాశాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలు, నూతనంగా తీసుకొచ్చిన ఐటీ పాలసీల గురించి నారా లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు సిఫీ చైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేసారు. ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు తో చర్చించి తదుపరి ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని సిఫీ ప్రతినిధులను లోకేష్ కోరారు.సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న నేడు ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. విశాఖపట్నంలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు గురించి చర్చించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా రాజు వేగేశ్న ను మంత్రి నారా లోకేశ్ కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను ఆయనకు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇతర ఐటీ విధానాల గురించి రాజు వేగేశ్నకుతెలిపారు. నారా లోకేశ్ తో భేటీ సందర్భంగా రాజు వేగేశ్న ఏపీలో పెట్టుబడులకు సుముఖత వ్యక్తం చేశారు. సిఫీ సంస్థ ఫార్చ్యూన్-500 కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

# మహా కుంభమేలాగా మారిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర





### మేడారం మినీ జాతర - నాలుగు రోజులు ఇలా.....

మేడారం లోని సమ్మక్క కన్నెపల్లి లోని సారాలమ్మ దేవదాయాలను నేడు ఆదివాసీ పూజారులు శుద్ధి చేస్తారు. హద్దుల్లో ద్వారా స్తా%శీ%బాలు కట్టి గ్రామ నిర్భందం చేస్తారు. ఫిబ్రవరి 13 న సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద పుసుపు కుంకుమ లతో అమ్మవార్లును ప్రతిష్టంచి ప్రతేక పూజలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 14 న భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మెక్కులు చెల్లించుకొని ఉంటుంది. ఫిబ్రవరి 15 న ఆలయ పూజారులు గిరిజన సంప్రదాయ ప్రకారం అమ్మవార్లకు ప్రతేక పూజలు నిర్వహిస్తారు.

### మేడారం జాతరలో భక్తులకు సౌకర్యాలు

మినీ జాతర సందర్భంగా భక్తులకు సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం రూ. 530 కోట్లు మంజూరు చేసింది జంపన్న వాగులో స్నానాలా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు విడిది చేసే ప్రాంతాల వరకు వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలువ పందిళ్ళు తాగు నీటి కోసం నల్లాలు ఏర్పాట్లు చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసి పటిష్ట బందోబస్త్ నిర్వహిస్తున్నారు. అలాగే భక్తుల కోసం హెల్త్ సబ్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చారు. 400 మంది కార్మికుల తో పారిశుధ్య పనులు చేస్తున్నారు.

# అబద్దాలలో హరీష్ రావును మించిన వారు లేరు



రుణమాఫీపై రైతులను మోసం చేశారని, రైతులకు రైతు భరోసా అందిస్తూ మొన్నటి రోజున ఎకరం, రెండు ఎకరాలు.. ఇలా వరుసగా రైతులకు అందిస్తే అబద్దాల హరీష్ రావు ఒక దుష్ప్రచారానికి తెరలేపారని దుయ్యబట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన నకీర్తి కనకవ్వ కు రైతు భరోసా విషయంలో 31 గుంటలు ఉంటే కేవలం 1650 రూపాయలు వేశారని హరీష్ రావు అబద్ధాలు చెప్పి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశాడని విమర్శించారు. వాస్తవంగా నకీర్తి కనకవ్వ కు 580/బి లో 4 గుంటలు, 943/10 లో 7 గుంటలు మొత్తం 11 గుంటలు ఉంటే దానికి 1650 రూపాయలు వచ్చాయని..కావాలంటే పొత్గల్ లోని వారి బ్యాంకు ఖాతాలో ఒకసారి సరి చూసుకోవచ్చని హితవు పలికారు. ఇప్పుడు హరీష్ రావు ఒకసారి కళ్ళకు కంటి ఆపరేషన్ చేయించుకోవాలని డిమాండ్ చేశారు.దుష్ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ గా హరీష్ రావు నిలుస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. హరీష్ రావు అసెంబ్లీలో , బయట కుల గణనపై కూడా ఇలానే అనవసరపు రాద్ధాంతం చేస్తున్నాడన్నారు. వారు చేసిన సమగ్ర సర్వేను బయట పెట్టకుండా అటకెక్కించారని..వారు 61 శాతం బీసీలకు ఇచ్చామంటున్నారు తీరా చూస్తే 51 శాతమే ఉందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు తప్పుడు విమర్శలకు దిగారని చెప్పుకొచ్చారు

ప్రభుత్వ విప్‌ఆది శ్రీనివాస్ విమర్శించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఓ రైతుకు వచ్చిన రైతు భరోసా డబ్బుల వివాదంపై హరీష్ రావు చేసిన ట్వీట్ కు ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూస్తూ ఓర్వలేక ప్రభుత్వంపై మూడు నెలల నుండి విమర్శలు చేస్తున్నారన్నారు.బావ, బామ్మర్దులు బీఆర్ఎస్ లో ఒకరిపై మరొకరు పైచేయి సాధించడానికి లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలకు కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని..ప్రభుత్వంపై మసిపూసి మారేడు కాయ చేసినట్లుగా, బట్ట కాల్చి ప్రభుత్వంపై వేసే విధంగా హరీష్ రావు, కేటీఆర్, ఈమధ్య కవిత కూడా వీళ్లకు తోడైందని మండిపడ్డారు. గత పది సంవత్సరాల మీ పరిపాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల కుప్పగా మార్చారన్నారు. రైతులకు రైతు భరోసా అందిస్తే చూసి ఓర్వలేక పోతున్నారని.. మీ హయాంలో రైతులకు 40 కిలోల సంచికి 44 కిలోలు తూకం వేసి రైతులను నిలువున ముంచారన్నారు. రైతు

# భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

పెరుగుదలకు ఆస్కారం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.14వ ఇండియా ఫ్రాన్స్‌సీఈవో ఫోరంలో మోదీ ప్రసంగించారు. ఈ సమావేశం ఇరుదేశాలకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తల సంగమం అన్నారు.'మీరంతా ఆవిష్కరణ, సహకార, సమీకృత మంత్రంతో పనిచేయడం నేను చూస్తున్నా. మీరు భారత్- ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సైతం బలోపేతం చేస్తున్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తో ఈ సమ్మిట్‌కు అధ్యక్షత వహించడం సంతోషకరంగా ఉంది. గత రెండేళ్లలో ఇది మా ఆరో సమావేశం. గతేడాది మా రిపబ్లిక్ డేకి మెక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేడు మేమిద్దరం కలిసి ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు అధ్యక్షత వహించాం. గత దశాబ్దంలో భారత్‌లో జరిగిన మార్పులు మీకు తెలుసు. స్థిరమైన, ఊహాజనిత విధానానికి సంబంధించిన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేశాం. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుంది. రక్షణరంగంలో "మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్"ని ప్రోత్సహిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు.ఇక, మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్నారు. పారిస్‌లో మంగళవారం జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి మోదీ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏఐ తో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను, భద్రతను, సమాజాన్ని ఏఐ మారుస్తోందని, ఈ శతాబ్దపు మానవతావాదానికి కోడ్ రాస్తోందన్నారు. ఇదిలాఉండగా.. తదుపరి ఏఐ యాక్షన్ సదస్సును భారత్‌లో నిర్వహించేందుకు సిద్ధమని మోదీ పేర్కొన్నారు. ఏఐ ఫౌండేషన్, కౌన్సిల్ ఫర్ సస్టైయినబుల్ ఏఐ ఏర్పాటుకు మద్దతు పలుకుతున్నామన్నారు.మరోవైపు.. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోదీ అమెరికాకు చేరుకోనున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ.. ఈసందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## మే నెలాఖరుకల్లా.. నర్మెట్ట ఆయిల్‌పాం ఫ్యాక్టరీ మొదలవ్వాలి

పనులను త్వరితగతిన పూర్తిచేసి, మే నెలాఖరు నాటికి ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సహకార, ఉద్యాన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు గద్వాల జిల్లా బీచుపల్లి ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరగా పూర్తి చేసి, తేలిన మొత్తాలను వెంటనే రికవరీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్లు మంత్రి తుమ్మలను కలిశారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే



42 శాతానికి పెంచుతామని ప్రకటించిందని..ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇవాళ ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే విషయంలో మీనమేషాలు లెక్కిస్తోందని ఆరోపించారు. విషయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అన్నారుకులాల వారీగా జనాభా లెక్కలు తప్పుగా చూపిస్తూ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా అగ్ర కులాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు సీలింగ్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎత్తివేసిందని, ఇప్పుడు ఏ సీలింగ్ లేదని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా పార్టీ పరంగా టికెట్లు ఇస్తామని సీఎం ప్రకటించడం బీసీలను నిలువునా మోసం చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని లేని పక్షంలో బీసీ సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం, తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రకులాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందని, ఇప్పుడు ఏ సీలింగ్ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని, లేదంటే యుద్ధం తప్పదని హెచ్చరించారు.

తెలంగాణ సేన

శుక్రవారం 14 - 02 - 2025

# పారాసిటమాల్ వాడుతున్నారా.. అరచేతుల్లో మీ ప్రాణాలు!




జ్వరం, తలనొప్పి వచ్చినప్పుడు వెంటనే మనకు గుర్తొచ్చేదేంటి. పారాసిటమాల్ ట్యాబ్లెటే కదా. ఇప్పుడు చెప్పబోయే విషయం తెలిస్తే ఆ మెడిసిన్ వేసుకోవడానికే భయపడతారు. ద సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఇటీవల ఓ నివేదిక విడుదల చేసింది. అందులో పారాసెటమాల్ సహా 50 రకాల మెడిసన్లు నాణ్యంగా లేవని తేలింది. అనేది ఔషధాల భద్రత, సమర్థత, నాణ్యతను నిర్ధారించే అగ్రశ్రేణి ఔషధ నియంత్రణ సంస్థ. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వచ్చిన వెంటనే పారాసిటమాల్ వేసుకుంటాం. అయితే సీడీఎస్‌సీఓ రెగ్యులేటరీ అధికారులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పారసిటమాల్ లేదని చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పారాసెటమాల్‌తో సహా 50 రకాల మెడిసన్లు.. వైద్యులు సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా లేవని పరిశోధనలో వెల్లడైంది. అంటే మందులు ఉద్దేశించిన విధంగా పని చేయకపోవచ్చు లేదా రోగులకు హాని కలిగించవచ్చు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిపుణులు.. వాఘోడియా (గుజరాత్), సోలన్ (హిమాచల్ ప్రదేశ్), జైపూర్ (రాజస్థాన్), హరిద్వార్ (ఉత్తరాఖండ్), అంబాలా, ఇండోర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రగ్ శాంపిల్స్ తీసుకున్నారు. నిబంధనలు అతిక్రమించిన ఫార్మాస్యూటికల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోలర్ అధికారులు చెబుతున్నారు. డ్రగ్స్ నాణ్యతలో రాజీపడకూడదని స్పష్టం చేస్తున్నారు.

## పామాయిల్ కంటే చౌకగా సన్‌ఫ్లవర్ ఆయిల్

**పోటీపడి ధర తగ్గించిన రష్యా,ఉక్రెయిన్**



ముంబై: రష్యా-ఉక్రెయిన్ పోరాటం సన్‌ఫ్లవర్ ఆయిల్‌కీ విస్తరించింది. ఈ రెండు దేశా లు తమ సన్‌ఫ్లవర్ ఆయిల్ నిల్వలను వదిలించుకునేందు కు పోటీ పడి ధరలు తగ్గించాయి. దప్రస్తుతం టన్ను శుద్ధి చేయని సన్‌ఫ్లవర్ ఆయిల్‌ని ఈ రెండు దేశాలు ఇన్సూరెన్స్, రవాణా ఖర్చులతో కలిపి 940 డాలర్లకే (సుమారు రూ.78,452) విక్రయిస్తున్నాయి. ఇదే సమయంలో టన్ను ముడి పామాయిల్ ధర 950 డాలర్లు పలుకుతోంది. బీమా, రవాణా ఖర్చులు దీనికి అదనం. సాధారణంగా ముడి సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర పామాయిల్ కంటే 100 డాలర్లు ఎక్కువగా ఉంటుంది.

### దిగుమతులు పెంచిన భారత్...

ధర తగ్గడంతో భారత కంపెనీలు పెద్ద ఎత్తున సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నెలలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల టన్నుల ఆయిల్ దిగుమతి కోసం ఆర్డర్ పెట్టాయి. ఇందులో ఇప్పటికే 3.2 లక్షల టన్నులు భారత రేవులకు చేరింది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో లీటర్ సన్‌ఫ్లవర్ వంట నూనె రూ.110 నుంచి రూ.120 మధ్య పలుకుతోంది. ఈ ధర ఇంకా తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రోజూ కాఫీ తాగండి..ఆయుష్షును పెంచుకోండి.!



నేటికాలంలో చాలా మంది గంటలతరబడి కూర్చొంటున్నారు. ముఖ్యంగా డెస్కు ఉద్యోగాలు చేసేవారు గంటలతరబడి కూర్చులకే అతుక్కుపోతున్నారు. దీంతో వారు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. అయితే ఎక్కువ సేపు కూర్చొన్నప్పటికీ రోజూ కాఫీ తాగడం వల్ల మరణ ముప్పును తగ్గించుకుని ఆయుష్షును పెంచుకోవచ్చని తాజాగా అధ్యయనం ఒకటి తేల్చి చెప్పింది. ఈ విషయంలో కాఫీ ఆశ్చర్యకరమైన ఆయుధంగా పనిచేస్తుందని పరిశోధకులు అంటున్నారు. కాఫీ తాగని వారితో పోలిస్తే..ఎక్కువ సేపు కూర్చుని ఉన్నప్పటికీ..రోజూ కాఫీ తాగేవారు పలు కారణాల వల్ల మరణించే ముప్పు నుంచి తప్పించుకుంటున్నారని అధ్యయనం వివరించింది. దాదాపు 10వేల మందిపై జరిపిన ఈ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. నిశ్చల జీవనశైలి కలిగి కాఫీ తాగే అలవాటు ఉండేవారిలో గుండెసంబంధిత సమస్యలతో మరణించే ముప్పు తక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు. ఎక్కువసేపు కూర్చుని కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు 2.5కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగే వారిలో మొత్తంగా మరణాల ముప్పు తక్కువగా ఉందని పరిశోధకులు ఈ అధ్యయనంలో తేలిపారు. ఈ అధ్యయనం వివరాలను సైన్స్ అలర్ట్ లో ప్రచురించారు.

### కాఫీ తాగడం వల్ల ప్రయోజనాలు..........

కాఫీని తాగితే మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయి. కాఫీలో కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి కొన్ని రకాల వ్యాధులకు చెక్ పెడతాయి. ఒక కప్పు కాఫీ తాగడం వల్ల ఎనర్జీ లెవల్స్ కూడా పెరుగుతాయి. శరీరంలో జీవక్రియలు చురుగ్గా ఉండేందుకు కాఫీ ఉపయోగపడుతుంది. అయితే ఒక్క కప్పు కాఫీ తాగితే ఈ ప్రయోజనం పొందవచ్చు. తక్కువ కాఫీ తాగడం వల్ల లివర్ కు రక్షణగా ఉంటుంది. హార్ట్ స్ట్రోక్స్, నరాలను ఉత్తేజపరచడం, మతిమరుపు, వంటి వాటికి కాఫీతో చెక్ పెట్టవచ్చు. పైన తెలిపిన విషయాలు కేవలం ప్రాథమిక సమాచారం మేరకు మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.

## అయోధ్య రామమందిరం పైకప్పు లీకేజీ

వర్షం కురిసినప్పుడు అయోధ్య రామమందిరం పైకప్పు నుంచి గర్భ గుడిలోకి నీరు లీక్ అవుతోందని ఆలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ తెలిపారు. నీటి లీకేజీ కారణంగా భక్తులు పూజలు చేయడం కష్టంగా మారుతుందన్నారు. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదని చెప్పారు. దీనిపై మందిర కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా స్పందించారు. ఆలయ పైకప్పుకు వాటర్ ప్రూఫింగ్ చేయిస్తామన్నారు. నీటి లీకేజీకి డిజైన్ సమస్య కాదని ఆయన స్పష్టం చేశారు.

## మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం

**భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం**

**రాష్ట్ర ప్రజలకు,ప్రజా ప్రభుత్వంనికి వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి**

**మినీ మేడారం సందర్భంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**మేడారం, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. తాడ్వాయి మండలం లోని మినీ మేడారం సందర్భంగా వన దేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాటు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్ మరియు క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారు ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు,అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

## తమలపాకుతో బోలెడు లాభాలు..

**ఆరోగ్యం బాలేనప్పుడు ఇలా చేశారంటే తక్షణ ఉపశమనం పొందొచ్చు**

దక్షిణాదిలో చాలా ఇళ్లలో భోజనం తర్వాత తాంబూలం వేసుకునే ఆచారం ఉంది. ఇప్పుడు ... అది తగ్గి ఉండవచ్చు. కానీ రెగ్యులర్‌గా తినేవాళ్లు చాలా మంది ఉన్నారు. ఆయుర్వేదం ప్రకారం తమలపాకు ప్రాముఖ్యత నోటిని శుభ్రపరచడానికి మాత్రమే పరిమితం కాదు. ఇది అనేక శారీరక సమస్యలను కూడా దూరం చేస్తుంది. వేసవిలో చాలా మందికి ముక్కు నుంచి రక్తం వస్తుంది. ఈ సమస్య నివారణకు తమలపాకు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. తమలపాకు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. తమలపాకు బ్యాక్టీరియాతో పోరాడుతుంది. కాబట్టి మొటిమలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలను ఇట్టే నివారిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పిని తగ్గించడంలో తమలపాకులు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. తమలపాకును రోజూ తినడం వల్ల కీళ్లనొప్పులు నయం అవుతాయి. తమలపాకును క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలో జీవక్రియ రేటు పెరుగుతుంది. జీవక్రియ రేటు పెరిగినప్పుడు బరువు తగ్గడం సులభం అవుతుంది. తమలపాకు పానీయం కూడా జలుబు నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. తమలపాకులను నీళ్లలో వేసి మరిగించి ఆ నీటిని తాగడం వల్ల జలుబు పోరాడి ఉపశమనం లభిస్తుంది. దీనితో పాటు తమలపాకు నీటిని తాగడం వల్ల జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. తమలపాకు నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. గ్యాస్ సమస్య తొలగిపోయి గుండె మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.



## డయాబెటిస్ బాధితులకు అలెర్ట్.. ప్రతిరోజూ ఇలా నడిస్తే మీ బ్లడ్ షుగర్?ఫుల్ కంట్రోల్?!

మధుమేహం చాలా క్లిష్టమైన వ్యాధి. ఈ వ్యాధిని అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే, గుండె, మూత్రపిండాలు, కళ్ళు, నరాలు సహా శరీరంలోని అనేక అవయవాలు తీవ్రంగా దెబ్బతింటాయి. కాబట్టి బ్లడ్ షుగర్ అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇక రక్తంలో గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచుకోవాలంటే ముందుగా స్వీట్లు, ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఫుడ్ తినడం మానేయాలి. దానితో పాటు, ప్రతిరోజూ తగినంత సమయం నడవడం ముఖ్యం. అప్పుడే చక్కెరతో ఆరోగ్యంగా జీవించవచ్చు. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, రోజుకు ఎంత సమయం వాకింగ్ చేస్తే బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది? దీనికి సమాధానం తెలుసుకోవాలి. అప్పుడు మాత్రమే మీరు అనుకున్న ప్రయోజనాలు పొందగలుగుతారు. వాకింగ్ మధుమేహ రోగులకు రెండు విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. మొదటిది నడక అనేది శారీరక వ్యాయామం. కాబట్టి, ఈ వ్యాయామం చేయడం వల్ల అదనపు కేలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రెండవది, వాకింగ్ శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. అందువల్ల, శరీరంలోని కణాలు రక్తంలో ఉన్న గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని కారణంగా చక్కెర స్థాయి తగ్గుతుంది. అందువల్ల మధుమే రోగులందరూ క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని వైద్యులు చెబుతుంటారు. 40 ఏళ్లు వచ్చిన తర్వాత కండరాలు క్షీణించడం ప్రారంభిస్తాయి. ఇది చాలా సాధారణ శారీరక ప్రక్రియ. అయితే, డయాబెటిక్ రోగుల శరీరం కండరాలను కోల్పోయినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయి చాలా పెరుగుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే, ఈ వ్యాధితో బాధపడేవారు కండరాల బలాన్ని పెంచుకోవాలి. దీనికోసం వాకింగ్ కోసం రోజులో కొంత సమయం కేటాయించండి . మీరు దాని నుండి ప్రయోజనం పొందుతారు. బ్లడ్ షుగర్ అదుపులో ఉండాలంటే రోజులో కనీసం 45 నిమిషాల పాటు నడవాలి. స్టెప్పుల విషయానికొస్తే కనీసం 6 వేల అడుగులు నడవాలి అయితే రోజుకు 9 నుంచి 10 వేల అడుగులు నడవగలిగితే. అప్పుడు మీరు ఎక్కువ లాభం పొందుతారు. అలాగే, రోజులో మీరు వాకింగ్ సమయాన్ని 3 భాగాలుగా విభజించుకోవాలి. అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం తర్వాత 15 నిమిషాలు నడవడం మంచిది. ఇలా చేయడం వల్ల షుగర్‌ని సులభంగా నియంత్రించు కోవచ్చు. అలాగే ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది.



## ఐఫోన్‌ని తలదన్నే ఫోన్‌ని దించుతున్న కంపెనీ



ఐఫోన్ అంటే కెమెరా క్వాలిటీ. ఈ క్వాలిటీతో సినిమాలు తీసేయచ్చు. అంతలా ఐఫోన్ గుర్తింపు దక్కించుకుంది. ఉండేది 48 మెగా పిక్సెల్ కెమెరా కానీ సినిమా రేంజ్ లో షాట్స్ ని తీయచ్చు. అయితే బ్యాటరీ విషయంలో మాత్రం తక్కువ సామర్థ్యంతో వస్తుంది. దీని వల్ల యూజర్లు తమ వెంట పవర్ బ్యాంకులు పట్టుకెళ్లాల్సిన పరిస్థితి. అయితే ఇప్పుడు ఐఫోన్ ని తలదన్నేలా ప్రముఖ కంపెనీ అత్యుత్తమ కెమెరా క్వాలిటీతో, అద్భుతమైన బ్యాటరీ బ్యాకప్ తో 5జీ స్మార్ట్ ఫోన్ ని లాంఛ్ చేసేందుకు సిద్ధమైందని టెక్ నిపుణులు చెబుతున్నారు. టెక్ నిపుణులు చెబుతున్న దాని ప్రకారం నోకియా కంపెనీ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పోటీని తట్టుకోవడం కోసం అత్యుత్తమ ఫీచర్స్ తో ఫోన్ ని తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు టాప్ ఫోన్ తయారీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న నోకియా ఆ తర్వాత పోటీలో వెనకబడిపోయింది. దీంతో ఈసారి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో నోకియా మ్యాజిక్ మ్యాక్స్ 5జీ స్మార్ట్ ఫోన్ అత్యుత్తమ కెమెరా ఫీచర్ తో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవు తున్నట్లు తెలుస్తోంది. 6.5 అంగుళాల డిస్ప్లేతో 120 హెడ్జెస్ రిఫ్రెష్ రేటుతో వస్తుంది. 8 జీబీ ర్యామ్ లేదా 12 జీబీ, 16 జీబీ, 16 జీబీ ర్యామ్ ఆప్షన్స్ తో వస్తుందట. 256 జీబీ లేదా 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ తో వస్తున్నట్లు సమాచారం. బ్యాటరీ ఏకంగా 7500 ఎంఏహెచ్ లేదా 7950 ఎంఏహెచ్ లేదా 8000 ఎంఏహెచ్ సామర్థ్యంతో వస్తున్నట్లు సమాచారం. 180 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ తో వస్తుందట. ఒకసారి ఛార్జ్ చేస్తే మూడు రోజులు పవర్ బ్యాకప్ ఉంటుందని సమాచారం.

### ఇక కెమెరా ఫీచర్స్ విషయానికొస్తే....

ప్రైమరీ కెమెరాగా 200 మెగా పిక్సెల్ కెమెరాని ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇది ఐఫోన్ లో ఉన్న కెమెరాతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ. ఇక 50 మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఇవి కాకుండా మరో రెండు కెమెరాలు ఒకటి 64 మెగాపిక్సెల్, మరొకటి 48 మెగా పిక్సెల్ తో వస్తుందట. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7 ప్రొటెక్షన్ తో వస్తున్నట్లు సమాచారం. ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టంతో క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 5జీ సీపీయూతో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇక దీని ధర విషయానికి వస్తే.. రూ. 44,900గా నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలోనే భారత మార్కెట్లో లాంఛ్ చేయబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఈ ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ నిజమైతే కనుక ఈ బడ్జెట్ లో ఐఫోన్ తో పోలిస్తే ఈ నోకియా మ్యాజిక్ మ్యాక్స్ 5జీ బెటర్ స్మార్ట్.

## అడవి పందులను ఎందుకు చంపేస్తున్నారు?



తమిళనాడులో అడవి పందులను కాల్చి చంపడానికి అక్కడి అటవీ అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికోసం శిక్షణ కూడా తీసుకుంటున్నారు.అయితే, ఆ జంతువులు అడవి వృద్ధికి సాయంగా ఉంటాయని పలువురు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇంతకీ ఈ పందులను చంపాల్సిన అవసరం ఏంటి? వాటితో వచ్చిన సమస్యలేంటి? తమిళనాడులో ముఖ్యంగా కొండలు, అడవులు సమీపంలో ఉన్న ప్రాంతాలలో వన్యప్రాణుల వల్ల మనుషులకు ఇబ్బందులు పెరుగుతున్నాయి.పంటలకు వన్యప్రాణులు.. ముఖ్యంగా అడవి పందులు తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఫిర్యాదులు చేస్తుంటారు.అడవి పందులను చంపేందుకు అనుమతి కావాలంటూ రైతు సంఘాలు గతంలో డిమాండ్ చేశాయి. అయితే, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఆ అనుమతి ఇవ్వబోమని అధికారులూ స్పష్టంచేశారు.దీంతో తమిళనాడు ప్రభుత్వం 2023-2024 సంవత్సరానికి వ్యవసాయ బడ్జెట్‌లో రైతులకు పరిష్కారం చూపారు. ఏనుగులు, అడవి పందులు, ఇతర వన్యప్రాణుల వల్ల మనుషులపై దాడులు జరగకుండా, పంటలకు నష్టం వాటిల్లకుండా ప్రణాళికలు రూపొందించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.తమిళనాడు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (వన్యప్రాణి) నేతృత్వంలో వేసిన కమిటీలో రైతులు, అటవీ, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, శాస్త్రవేత్తలు, వన్యప్రాణి సంరక్షకులు, పలువురు ప్రతినిధులు ఉన్నారు.కేరళలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించింది. తర్వాత తమిళనాడు ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేసింది. దాని ఆధారంగా జనవరి 9న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మానవ-వన్యప్రాణుల సంఘర్షణను నివారించడానికి, ఇరు వైపులా నష్టాలను నియంత్రించడానికి కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి అటవీ శాఖకు అనుమతి ఇచ్చారు.అటవీ పరిసర భూముల్లో పశువుల పెంపకానికి బదులు కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించడం, అడవిలోకి మేత కోసం పశువులను తీసుకెళ్లడానికి నివారించేలా రైతులకు పశుగ్రాసం సాగుకు ప్రోత్సాహకాలు, రాయితీలు అందించడం.. కలుపు మొక్కలను తొలగించడం, కంచెల నిర్మాణానికి సహకరించడం వంటి వివిధ కార్యక్రమాలను అమలు చేయాలని కమిటీ సూచించింది.ముఖ్యంగా కేరళ తరహాలో తమిళనాడులోనూ అడవి పందులను కాల్చేందుకు అనుమతించాలన్న వ్యవసాయ సంఘాల అభ్యర్థనతో ప్రభుత్వం పలు ఆదేశాలిచ్చింది. వాటిని అధికారులు మాత్రమే కాల్చేలా ఉత్తర్వులిచ్చింది.దీని ప్రకారం అడవి పందులు సంచరించే ప్రాంతాలను 3 జోన్లుగా విభజించారు.రిజర్వ్ నుంచి ఒక కి.మీ. వరకు ఉన్న ప్రాంతాన్ని 'ఏ' జోన్‌గా నిర్వచించారు. ఇక్కడ అడవి పందులను కాల్చడానికి అనుమతి లేదు.రిజర్వ్‌కు 1-3 కి.మీ.లోపు ఉన్న ప్రాంతాన్ని జోన్ 'బీ'గా నిర్వచించారు. ఆ ప్రాంతంలోకి ప్రవేశించిన అడవి పందులను పట్టుకుని అడవుల్లోకి వదలాలి.రిజర్వ్ నుంచి 3 కి.మీ.ల దూరం దాటిన ప్రాంతాలను జోన్ 'సీ'గా పేర్కొన్నారు, ఆ ప్రాంతాల్లో సంచరించే అడవి పందులను కాల్చేందుకు అటవీ శాఖను అనుమతించవచ్చని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.చంపిన అడవి పందులను రసాయనాలతో పూడ్చివేయాలి లేదా పూర్తిగా కాల్చివేయాలి. దీనికి సంబంధించిన డేటాను అటవీ శాఖ నిర్వహించాలి.అడవి పందులు ఉన్న ప్రతి ప్రాంతం నుంచి ఫీల్డ్ వర్కర్లుగా ఉన్న ఫారెస్ట్ రేంజర్, ఆ స్థాయిలలోని అటవీ అధికారులకు శిక్షణ అందించనున్నారు. కోయంబత్తూరులోని తమిళనాడు వన్యప్రాణి శిక్షణ సంస్థలో ఈ శిక్షణ ఇస్తారు."తమిళనాడులోని అటవీ అధికారులకు ఈ నెలలో ఐదు లేదా ఆరు విభాగాలలో శిక్షణ ఇవ్వనున్నాం. వారికి అడవి పందులను కాల్చడంపై శిక్షణ ఇవ్వడమే కాకుండా, వ్యవసాయ భూములు, జనావాసాలను ఆక్రమించే వన్యప్రాణులను ఎలా వెంబడించాలి, ఎలా రక్షించాలి అనే దానిపై శిక్షణ కూడా ఇవ్వనున్నాం" అని తమిళనాడు వన్యప్రాణి శిక్షణ సంస్థ డైరెక్టర్ సేవా సింగ్ బీబీసీతో అన్నారు.అటవీ శాఖ ఫీల్డ్ వర్కర్లకు ఈ శిక్షణ కోసం రిటైర్డ్ జిల్లా అటవీ అధికారి చంద్రశేఖరన్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. అటవీ శాఖలో పనిచేస్తున్న మాజీ సైనిక సిబ్బంది మాత్రమే కాకుండా సాయుధ బలగాలు, టాస్క్ ఫోర్స్ సహా సీనియర్ పోలీసు అధికారులను కూడా షూటింగ్ శిక్షణకు యోగించుకుంటామని చంద్రశేఖరన్ తెలిపారు."అడవి పందులను కాల్చడం అంత తేలికైన పని కాదు. గుండె, మెదడు, ఊపిరితిత్తులకు తూటా తగిలితే అవి వెంటనే చనిపోతాయి. లేకుంటే పారిపోతాయి. అలాగే అడవి పందులు రాత్రిపూట మాత్రమే బయటకు వస్తాయి. అందుకే వాటిని కాల్చేటప్పుడు ఇతరులకు హాని కలగని విధంగా తుపాకీలను వాడాలి" అని చంద్రశేఖరన్ చెప్పారు.అడవి పందులు అడవులను శుభ్రపరిచేవి కాబట్టి, వాటిని చంపడం వల్ల పర్యావరణం, అటవీ, వన్యప్రాణుల జీవన చక్రంపై ప్రభావం చూపుతుందని శిక్షణలో బోధిస్తున్నట్లు కొంతమంది ఫీల్డ్ వర్కర్లు బీబీసీతో చెప్పారు. అందువల్ల, వాటిని వలలో బంధించాలని.. లేదా అడవిలోకి వెళ్లేలా చేయాలని, చివరి ప్రయత్నంగా మాత్రమే కాల్చాలని ట్రైనర్లు చెబుతున్నట్లు వారు వివరించారు.ఈ శిక్షణ పొందిన కుర్తాళం అటవీశాఖ అధికారి శంకర్ రాజా మాట్లాడుతూ.. ఈ శిక్షణలో అడవి పందులను చంపడం కంటే వాటిని తరమడం ఎలాగో నేర్చుకున్నామని, రైఫిల్స్ హ్యాండిల్ చేయడం కూడా నేర్చుకున్నామని తెలిపారు.అడవి పందులు లేకుంటే అడవుల్లో విత్తనాల వ్యాప్తికి, అడవిని శుభ్రపరిచే పనులకు ఆటంకం ఏర్పడుతుందని, అడవి పందులను దట్టమైన అడవుల్లోకి వదిలేస్తే తిరిగి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని అటవీశాఖ అధికారి అంబాలవానన్ తెలిపారు.

కేరళలో అడవి పందులను కాల్చేందుకు అక్కడి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది, 2020 నుంచి దీన్ని అమలు చేస్తోంది. తమిళనాడుతో పోలిస్తే అక్కడ వేరే పద్ధతిని అవలంబిస్తున్నారు.కేరళకు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి, అటవీ శాఖ డిప్యూటీ కన్జర్వేటర్ విజయ్ ఆనంద్ బీబీసీతో మాట్లాడుతూ "కేరళలో 2020 నుంచి అటవీ శాఖ నుంచి శిక్షణ పొందిన షూటర్లు అడవి పందులను కాలుస్తున్నారు. అడవి పందుల సమస్య పాలక్కాడ్, మలప్పురం, వాయనాడ్ వంటి జిల్లాల్లో ఎక్కువగా ఉంది. మేం అక్కడ 1,500కు పైగా పందులను చంపాం" అని అన్నారు.ఆ తర్వాత ఈ విధానంలో కొన్ని మార్పులు చేశామని విజయ్ ఆనంద్ చెప్పారు. గ్రామ పంచాయతీ హెడ్‌ని గౌరవ అటవీ అధికారిగా, గ్రామ కార్యదర్శిని అనుమతులు మంజూరు చేసే అధికారిగా గుర్తిస్తూ, వ్యవస్థలో కొన్ని మార్పులు చేశామని విజయ్ ఆనంద్ తెలిపారు. అడవి పందుల బెడదపై గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేసే విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు."లైసెన్స్ ఉన్న రైఫిల్ షూటర్లు ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్నారు. వారు అడవి పందులను చంపుతారు. పందుల కళేబరాలను నాశనం చేసే బాధ్యత పంచాయతీలదే అయినప్పటికీ ఈ పనులు రైతులే చేస్తుంటారు"

## నీళ్లను ఇలా తాగితే బరువు త్వరగా తగ్గుతారా?



మానవ శరీరంలో ఎక్కువ శాతం నీటిని కలిగి ఉంటుంది.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేడ్ గా ఉంచాలని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఎక్కువగా నీటిని తాగుతూ ఉండాలి.. నీరు ఎక్కువగా తాగడం వల్ల బరువు అదుపులో ఉంటుందనేది నిజమేనా? నిజానికి నీరు తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. నీరు తాగడం వల్ల కేలరీలు కూడా వేగంగా కరిగిపోతాయని అంటున్నారు.. మరి ఇందులో నిజమేంత ఉందో తెలియాలంటే కాస్త వివరంగా తెలుసుకుందాం. మాములుగా నీటిని రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్లు వరకు తాగాలని నిపుణులు చెబుతున్నారు.. మీరు బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే, సరైన పద్ధతిలో నీరు త్రాగండి. మీరు బరువు తగ్గాలనుకుంటే, ఆహారం తీసుకున్న అరగంట తర్వాత లేదా తినడానికి 2 గంటల ముందు ఎల్లప్పుడూ నీరు త్రాగాలి.. నీళ్లు తాగితే ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది.. అతిగా తినకుండా ఉంటారు. మీరు పరిమితుల్లో తినేటప్పుడు, బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది. అలాగే, మీరు చిరుతిండికి దూరంగా ఉండండి. ఈ నీటిని తీసుకోవడం వల్ల అనేక సమస్యలు దూరం అవుతాయి.. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరానికి పోషకాలను అందించడంతో పాటు శరీరంలోని మురికిని కూడా తొలగిస్తుంది.. అలాగే వారానికి ఒకసారి నీటి ఉపసవాసం చెయ్యడం మంచిది.. కొంతమంది ఇలా 8 రోజుల పాటు నిరంతరం చేస్తుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా చేయడం వల్ల ఆయాసం, తల తిరగడం, బలహీనత వంటి సమస్యలు వస్తాయి.. అందుకే ఒక్కసారి తీసుకోవాలి.. ఇది గుర్తుంచుకోవాలి. ప్రయత్నించే ముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించ వలసిందిగా మనవి.

# గురి మిస్సవొద్దు గురూ!



అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ొ% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ొ% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

### మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%హ్రశీతీ్ వతీఎ ఎవఎశీతీఎ%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ొ% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ొ% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

### నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవష్%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ొ% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ొ% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

### తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ొ% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ొ% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనాచీ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ొ% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ొ% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ొ% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

### ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్సత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ొ% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ొ% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

### వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ూతీవంవత్ దీఖుం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఖుంబతీవ జూతీఅఎఱజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశీతీఖుఅఎవ ఖఅఞఅవ్‌ఎౌ% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ొ% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ూఉజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

### జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ొ% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ొ% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ొ% అన్నీ ఉండాల్సిందే!

### ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ ట్కస్టైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ూఱటవం ూఅఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ొ% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ొ% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నదీ నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ొ% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

### లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ొ% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ొ% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ొ% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశీఎబం శీఅ్ ష్ట్రవ జూథ్‌ష్ట్రా చీశీ శీఅ్ ష్ట్రవ శీఎ్‌ఖఎశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

### రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ొ% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ొ% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ొ% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ొ% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట. ఇందుకోసం చాలా సూచనలే వినిపిస్తాయి కానీ అందులో ముఖ్యమైన కొన్ని అంశాలు మాత్రం తప్పకుండా గుర్తుంచుకోవాలి. విలువల పట్ల కచ్చితంగా ఉండేవారిని ఆఫీసు రాజకీయాల్లోకి దింపేందుకు ఎవరూ బలవంతపెట్టరు. మీ గురించో ఇతరుల గురించో వినిపించే ప్రతికూలమైన మాటలకు స్పందించే ముందు కాస్త ప్రశాంతంగా ఆలోచించండి. ఆఫీసు నిబంధనలను, లక్ష్యాలను క్రమం తప్పకుండా పాటించినంత కాలం ఏ రాజకీయాలూ మన జోలికి రావు. ఆఫీసుకు సంబంధించి మీ నోటి నుంచి వచ్చే ప్రతి మాటా%ొ% మరొక చోటికి చేరుతుందని గుర్తుపెట్టుకోండి. ఇతరులకు సాయం చేసేందుకు, అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండండి. అది మీ గౌరవాన్ని పెంచుతుంది. ఫలితాలు ఎప్పటికైనా బయటపడతాయి. మాటల కంటే ఎక్కువ శబ్దం చేస్తాయి. అందుకని మీ పనినే మాట్లాడనివ్వండి.

పనికి సంబంధించి ఏం చేశాం, అది ఏ దశలో ఉంది, ఎలాంటి ఫలితాలు వచ్చాయి లాంటి విషయాలన్నీ నోట్ చేసి ఉంచుకోండి. చిన్నచిన్న తప్పులే! ఆది నిష్టూరమే మేలు: సరే అని ఒప్పుకోవడం తేలిక%ొ% ఆ తర్వాత తప్పుకోవడం అసాధ్యంగా మారిపోవచ్చు. పై అధికారి పెట్టే బాధ్యత కావచ్చు, కొలీగ్ అడిగే సాయం కావచ్చు, వచ్చిన పనిలో నాణ్యత కావచ్చు%ొ% తలాడించే ముందు ఒక్క క్షణం ఓపిక పడితే, ఆ పని చేయడంలో సాధకబాధకాలను ముందే నివృత్తి చేసుకుంటే పని సజావుగా సాగిపోతుంది. లేకపోతే తిట్టుకుంటూ పని చేయడం అటుంచితే%ొ% వాయిదాలు వేయడం, మాటామాటా పెరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

**వైఫల్యాల బరువు మనదే:** తీవ్రతను బట్టి ప్రతి వైఫల్యమూ ఎంతో కొంత ప్రభావం చూపిస్తుంది. ఆ విస్ఫోటనంలో అసహనం బయటపడటం సహజం. దాంతో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడమో, తప్పు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడమో జరుగుతుంటుంది. గెలుపోటములలో ఒక భాగంగా వైఫల్యాన్ని అంగీకరించినప్పుడు, పరిస్థితులను అంచనా వేసేందుకు గొప్ప అవకాశంగా భావించినప్పుడు%ొ% అసహనం ఉండదు.

**మనసా రిలాక్స్:** నిరూపించుకోవాలంటే కష్టపడి తీరాల్సిందే. శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాల్సిందే! కానీ, అటు శరీరమూ, ఇటు మనసూ ఒత్తిడిలోకి జారకుండా, నీరసించి పోకుండా గమనించుకుంటూ ఉండాలి. పనికీ పనికీ మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, పనిగంటల విషయంలో పరిమితి గమనించుకోవడం, కుటుంబంతో కాసేపు సమయం గడపడం, వ్యాయామానికీ తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**సలహాలు వినండి:** పని అన్నాక రకరకాల సలహాలు వినిపిస్తాయి. వినడంలో తప్పు లేదు. వాటి గురించి కాసేపు విశ్లేషించడం వల్ల సమయం వృథా కాదు. మెదడుకి మూతపెట్టేసి, సలహా వినిపిస్తే చిరాకుపడిపోతే%ొ% కొన్నిసార్లు విలువైన సూచనలు చెవి పక్క నుంచి జారిపోవచ్చు. సలహాలు వినేందుకు సానుకూలంగా లేకపోతే అనుభవజ్ఞులు దూరమైపోవచ్చు.

**సాయం కోసం సిగ్గు వద్దు:** అందరికీ ప్రతి విషయంలోనూ అన్నీ తెలియాలని లేదు. సకలశాస్త్ర పారంగతుడు ఈతలో ప్రావీణ్యుడు కాకపోవచ్చు. కానీ, చాలామంది ఇతరులను అడిగేందుకు సిగ్గుపడతారు. చులకన అవుతామని వాపోతారు. సాంకేతికంగానే కాదు%ొ% ఏదన్నా కష్టం వచ్చినప్పుడు కూడా దాన్ని ఇతరులతో పంచుకునేందుకు మొహమాటపడతారు. సలహా అయినా, ఓదార్పు అయినా నోరు తెరిచి అడిగినప్పుడు అంతరాలు కరిగిపోతాయి. పరిష్కారానికి ఎంపికలు పెరుగుతాయి.

# మీ గోడ బంగారం కానూ









ఇల్లు బాగుందా అని ఎవరన్నా అడిగితే బాగాలేకేం బంగారంలా ఉంది అంటుంటాం. బాగున్నదేన్నైనా బంగారంతో పోల్చడం మనకు అలవాటు. మరి ఆ సింగారాన్ని స్వీట్‌హోమ్‌కి జోడీ చేస్తే మరింత సొబగుగా ఉంటుంది అనుకున్నారేమో డిజైనర్లు వాల్ పేపర్లను పసిడి వర్ణాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఇంటీరియర్ ఏదైనా ఇట్టే సెట్ అయిపోతూ వావ్ అనిపించే లుక్ తేవడం ఈ వన్నెకే సాధ్యం మరి! ఎండదీ వెన్నెలదీ బంగారు వన్నే ఓ మసక వేళ. మబ్బులదీ, కెరటాలదీ కూడా ఒకానొక సంధ్యన పసిడి ప్రియరాగమే. గుండెల్లో గుడి కట్టిన వాళ్ల మనసుకంటే బంగారం మరోటి కనిపించదు చాలాసార్లు. అలాంటి వాళ్లతో కలిసుండే ముచ్చటైన పొదరింట్లో బంగారం రంగారుతుంటే ఎంత అందంగా ఉంటుంది. తొలిమలి సంధ్యలన్నీ మనవే అనిపిస్తాయి! కంటికీ మనసుకూ 'సిరి'సంగా ఉంటుంది కదా?! అందుకే ఇంటీరియర్‌లో ఇప్పుడు స్వర్ణవర్ణపు సందడి పెరిగింది. గోల్డెన్ యాక్సెంట్ వాల్ పేపర్లు ఇంటీరియర్‌లో నయా ట్రెండ్ అయ్యాయి.

### రిచ్ రిచ్

బంగారమే కాదు బంగారపు రంగు కూడా రిచ్ లుక్‌ని ఇస్తుంది. హొటల్, రెస్టారెంట్లలోనూ ఆంబియన్స్ రిచ్‌గా కనిపించిందంటే అక్కడ పసిడి ఛాయలున్నట్టే. ఇక, ఇంటి విషయంలోనూ ఈ సూత్రం వర్తిస్తుంది. మనం ఏదైనా గదికి రిచ్‌లుక్ తీసుకురావాలనుకుంటే ఆ గది ఇంటీరియర్ అక్కడి వస్తువుల్లో బంగారు రంగు జొప్పిస్తే సరి! వాల్‌పేపర్లు ఇందుకు సరైన ఎంపిక. గోల్డెన్ షేడ్‌లో మెరిసే రకరకాల ఆకులు, తీగలు, చెట్ల ఆకృతులు ఉన్న చోటికి కొత్త ఆకర్షణను తీసుకొస్తాయి. రస్టిక్‌లుక్ కోసం వాడే ఇటుకలు, రాళ్లలాంటి వాల్ పేపర్లనూ బంగారు వన్నెల్లో రూపొందిస్తున్నారు. చమ్కీలా మెరిసే గోల్డెన్ కలర్ వాల్ పేపర్లతో పాటు, సాదా పసిడి రంగు మీద చిన్నచిన్న డిజైన్లు వచ్చేవీ ఉంటున్నాయి. ఇవి కాక, పున్నమి నాటి పసిడి వెన్నెల కాంతులను ఆవిష్కరించేవీ ఈ రకంలో దొరుకుతున్నాయి. హాలు, బెడ్‌రూం, లివింగ్ రూం ఇలా మనకు నచ్చిన చోట వీటిని అతికించుకోవచ్చు. పసిడి వన్నెలు చిమ్మే వీటిని చూసిన ఎవరైనా మీ గోడ బంగారం కానూ అనాల్సిందే ఇక!

# పౌరుల గోప్యతకు ముప్పు!

**కొత్త సైబర్ సెక్యూరిటీ నిబంధనలపై అభ్యంతరాలు**

**యూజర్ల డాటాపై ప్రభుత్వానికి అధికారాలు**

**రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకం: న్యాయ నిపుణులు**




కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం(డీఓటీ) తీసుకురానున్న నూతన సైబర్ భద్రత నిబంధనల పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిబంధనలు వినియోగదారుల డాటాపై ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అధికారాలు కల్పిస్తున్నాయని, వ్యక్తిగత గోప్యతకు ఇది భంగకరమని, రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ భద్రతను పటిష్ఠం చేసేందుకు రూపొందించిన సైబర్ సెక్యూరిటీ రూల్స్ ముసాయిదాను ఆగస్టు 28న డీఓటీ ప్రకటించింది. 30 రోజుల గడువు ఇచ్చి అభిప్రాయాలు సేకరించింది. టెలికం సంస్థలు, న్యాయ నిపుణులు ఈ నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. సైబర్ భద్రత కోసం ప్రభుత్వం టెలికం సంస్థల నుంచి వినియోగదారుల సమాచారాన్ని సేకరించేలా కొత్త నిబంధనలు అధికారం కల్పిస్తున్నాయి. ఇప్పుడు జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఇలా డాటాను పొందేందుకు ప్రభుత్వానికి చట్టాలు వీలు కల్పిస్తున్నాయని ఇండస్‌లా సంస్థ భాగస్వామి శ్రేయ సూరి చెప్పారు. కొత్త నిబంధనలు మాత్రం వ్యక్తిగత డాటాను పూర్తిస్థాయిలో పొందే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తున్నాయని, ఇది డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్(డీపీడీపీ చట్టం)తో పాటు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని ఆమె అభిప్రాయపడ్డారు.

తెలంగాణ సేన



# 'శివశక్తి పాయింట్' వయసు 370 కోట్ల సంవత్సరాలు

## భూమిపై జీవానికి దీనికి సంబంధం ఉందా ?



చంద్రయాన్-3 ల్యాండ్ అయిన ప్రాంతం వయసు 370 కోట్ల సంవత్సరాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అధ్యయనం వెల్లడించింది.అదే కాలంలో భూమిపై మొట్టమొదట సూక్ష్మజీవులు కనిపించాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే కనుగొన్నారు. ఇది చంద్రుడు, భూమి మధ్య చారిత్రక సంబంధంపై ముఖ్యమైన సమాచారాన్ని అందించింది.దీనికి సంబంధించిన ఇస్రో పరిశోధన రిపోర్ట్ ప్రముఖ సైంటిఫిక్ జర్నల్ 'నేచర్'లో ప్రచురితమైంది.ఇంతకీ ఈ అధ్యయనం ఏం చెబుతోంది? ఇది ఎందుకు ముఖ్యమైనది?2023 ఆగస్టు 23న ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 మాడ్యుల్‌ను దింపారు. ఇలా దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండ్ చేసిన మొదటి దేశంగా భారత్ అవతరించింది. అమెరికా, సోవియట్ యూనియన్, చైనా తర్వాత చంద్రుడిపై స్పేస్‌క్రాఫ్ట్‌ను ల్యాండ్ చేసిన దేశంగా భారత్ నిలిచింది.చంద్రయాన్-3 మాడ్యుల్ దిగిన ప్రాంతం వయసును ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ల్యాండింగ్ సైట్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ 'శివశక్తి పాయింట్' అనే పేరు పెట్టారు.ఈ ప్రదేశం 370 కోట్ల సంవత్సరాల నాటిదని శాస్త్రవేత్తలు చెప్పారు.2016లో నేచర్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. గ్రీన్‌లాండ్‌లో కనుగొన్న ఏకకణ సూక్ష్మజీవుల శిలాజ అవశేషాలు 370 కోట్ల ఏళ్ల నాటివి.ల్యాండింగ్ ప్రాంతం వయసు కనుగొనడంపై ఇస్రో మాజీ శాస్త్రవేత్త మైలస్వామి అన్నాదురై మాట్లాడుతూ "ఈ ఆవిష్కరణ భూమి, చంద్రుడి మధ్య ఎంత దగ్గరి సంబంధం ఉందో తెలుసుకోవడానికి సహాయపడుతుంది" అని చెప్పారు."దక్షిణ ధ్రువం వద్ద ల్యాండింగ్ ఒక గొప్ప విజయం. ఇప్పుడు, ఈ ప్రాంతం పురాతనమైనదిగా గుర్తించారు. ఈ ఆవిష్కరణ చాలా ముఖ్యమైనది, విలువైనది. ఇది నేచర్ జర్నల్‌లో ప్రచురితమైంది" అని ఆయన అన్నారు.

**చంద్రయాన్ -3 ఇస్రోకు ప్రజ్ఞాన్ రోవర్ ఇప్పటి వరకు ఏం సమాచారం ఇచ్చింది? పరిశోధన ఎలా చేశారు ?**

అహ్మదాబాద్‌లోని ఇస్రో ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు ఈ అధ్యయనం చేశారు. వారు చంద్రయాన్-3 ల్యాండింగ్ ప్రాంతం లక్షణాలు, స్థలం నైసర్గిక స్వరూపం తదితర విషయాలు పరిశీలించారు.ఇస్రో శాస్త్రవేత్తలు అధునాతన ఇమేజింగ్ పరికరాలను ఉపయోగించి చంద్రుని క్రేటర్స్, రాతి నిర్మాణాలను నిరంతరం అధ్యయనం చేస్తున్నారు. చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్ చుట్టూ ఉన్న భూభాగాన్ని అధ్యయనం చేయడానికి వారు అధిక-రిజల్యూషన్ రిమోట్ సెన్సింగ్ డేటాసెట్‌లను ఉపయోగించారు.చంద్రయాన్-3 ల్యాండ్ అయిన ప్రాంతం మొదటి మ్యాప్ ముఖ్యమైన ఫలితాలను వెల్లడించింది.శాస్త్రవేత్తలు ల్యాండింగ్ ప్రాంతంలో మూడు విభిన్న రకాల భూభాగాలను అధ్యయనం చేశారు.



బాగా ఎత్తుపల్లాలున్న కఠిన ప్రాంతం(హై రిలీఫ్ రగ్గ్‌డ్ టెర్రైన్), బాగా ఎత్తుపల్లాలున్న మెత్తని మైదానం(హై రిలీఫ్ స్మూత్ ప్లెయిన్), తక్కువ ఎత్తుపల్లాలున్న మెత్తని మైదానం(లో రిలీఫ్ స్మూత్ ప్లెయిన్స్).

**చంద్రయాన్-3 అంతరిక్ష నౌక వాస్తవానికి లో రిలీఫ్ స్మూత్ ప్లెయిన్స్‌లో ల్యాండ్ అయింది.**

ఆ ప్రాంతంలో శిలలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో తెలుసుకోవడానికి సమగ్ర సర్వే నిర్వహించారు. దీని ప్రకారం, ల్యాండింగ్ సైట్‌కు దక్షిణంగా 14 కిలోమీటర్ల దూరంలో 540 మీటర్ల వ్యాసంతో కొత్త బిలం కనుగొన్నారు. ఇక పడమటి వైపున చిన్న రాతి శకలాలు ఉన్నాయి. ఇవి సమీపంలోని 10 మీటర్ల వెడల్పు గల బిలం నుంచి ఉద్భవించి ఉండవచ్చు.ఈ రాళ్లను (క్రేటర్ సైజ్-ఫ్రీక్వెన్సీ డిస్ట్రిబ్యూషన్) అధ్యయనం చేయడం ద్వారా ఆ ప్రాంతం వయసును లెక్కించారు. చంద్రుని దక్షిణం వైపున ఉన్న స్కోమ్‌బెర్గర్ బిలం అవశేషాలు ల్యాండింగ్ ప్రాంతంలో కొద్దిగా ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

భూమి మినహా ఏడు గ్రహాలు ఒకే వరుసలో.. ఈ ఖగోళ అద్భుతం ఎప్పుడంటే

ప్రాంతం వయసును కనుగొనడం చంద్రుని దక్షిణ ధ్రువ చరిత్రను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది.ఈ విషయమై శాస్త్రవేత్త టి.వి.వెంకటేశ్వరన్ బీబీసీతో మాట్లాడుతూ "చంద్రయాన్-3 వల్ల లభించిన అదనపు సమాచారంగా దీన్ని చూడాలి. దీని ద్వారా చంద్రుని భౌగోళిక చరిత్రను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం" అని అన్నారు.చంద్రుడి పుట్టుకపై 3 సిద్ధాంతాలు ఉన్నాయని వెంకటేశ్వరన్ తెలిపారు. దీని ప్రకారం, భూమి, చంద్రుడు ఒకే సమయంలో ఏర్పడినట్లు మొదటి వాదన. రెండోది.. భూమి, చంద్రుడు వేర్వేరు సమయాల్లో వివిధ ప్రాంతాలలో ఏర్పడ్డాయి. కొన్ని కారణాల వల్ల చంద్రుడు భూమికి దగ్గరగా వచ్చి అక్కడే ఉంటోంది. మూడోది.. ఒక ఉల్క భూమిపై పడి, భూమిని చీల్చి, చంద్రుడు ఏర్పడ్డాడనే సిద్ధాంతం కూడా ఉంది."మూడో వాదన ఎక్కువగా నమ్మదగినది. అయితే, మిగిలిన రెండు నిజం కాదని చెప్పడానికి మా వద్ద ఎటువంటి ఆధారాలు లేవు" అని వెంకటేశ్వరన్ అన్నారు.భూమికి ఎదురుగా ఉన్న చంద్రుని భాగం అనేది దాని అవతలి వైపుతో పోలిస్తే భిన్నంగా ఉంటుందని ఆయన చెప్పారు."చంద్రునిపై అగ్నిపర్వతం ఉందని మాకు తెలుసు, అది ఎప్పుడు ఆగిందో తెలియదు. భూమి, చంద్రుని మధ్య సంబంధం, చంద్రుడు ఎలా ఏర్పడ్డాడు? దాని నిర్మాణంపై చాలా ప్రశ్నలు ఉన్నాయి. వీటికి సమాధానాలు కనుగొనే ప్రయాణంలో ఇస్రోకు ఈ ఆవిష్కరణ ఒక ముందడుగు" అని వెంకటేశ్వరన్ వివరించారు.చంద్రునికి అవతలి వైపున లక్షల సంవత్సరాల క్రితం అగ్నిపర్వతం ఉందని 2024



నవంబర్‌లో నేచర్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం వెల్లడించింది. అమెరికా, చైనా శాస్త్రవేత్తలు ఈ అధ్యయనం చేశారు.చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్ చాలా పురాతనమైనదని స్పష్టమైనట్లు వెంకటేశ్వరన్ తెలిపారు. అయితే ఈ పరిశోధనకు జీవం పుట్టుకతో సంబంధం లేదని ఆయన చెప్పారు.

**మునుపటి విజయాలు**

చంద్రునిపైకి దిగిన చంద్రయాన్-3 అంతరిక్ష నౌకలో రెండు ప్రధాన భాగాలు ఉన్నాయి. ఒకటి విక్రమ్ ల్యాండర్, మరొకటి ప్రజ్ఞాన్ అనే రోవర్.రోవర్‌లో రెండు పరికరాలు, ల్యాండర్‌పై మూడు పరికరాలు అమర్చారు.ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్‌లు పది రోజుల పాటు చంద్రుడి ఉపరితలం మీద అనేక శాస్త్రీయ పరిశోధనలు చేసి, అక్కడి మూలకాలను, మట్టి నమూనాలను, ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసాలను, ఇతర అంశాలపై కీలకమైన సమాచారాన్ని, చంద్రుడి దక్షిణ ధ్రువానికి సంబంధించిన ఫొటోలను భూమికి చేరవేశాయి.రోవర్‌కు ఉన్న 'లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో సల్ఫర్ ఉన్నట్లు కనుగొందని ఇస్రో వెల్లడించింది. దీంతోపాటు అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, సిలికాన్, ఆక్సిజన్‌లను ప్రజ్ఞాన్ రోవర్ కనుగొందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రకటించింది."చంద్రయాన్-3 అంతరిక్ష నౌక ఎవరూ చేయని పని చేసింది".

# పిల్లల బొమ్మలు, మారణాయుధాలు

**సిరియా ద్వారా ఆయుధ సరఫరాకు రష్యా, ఇరాన్ ఎలా సహకరించుకున్నాయి?**

సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కిందటేడాది చివరలో రాత్రికి రాత్రే గద్దె దిగిపోవడం పశ్చిమాసియాలో రష్యా ప్రాబల్యంపై తీవ్ర ప్రభావం చూపింది.ముఖ్యంగా ఇది రష్యా, టెహ్రాన్ మధ్య గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న సహకారానికి గండి కొట్టింది. ఆయుధాల రహస్య సరఫరా ద్వారా ఈ రెండు దేశాలు తమ బంధాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి.అసద్ పాలనలో రహస్యంగా సాగిన ఈ ఆయుధ చీకటి వ్యాపారంలో దాగున్న అంశాలను బీబీసీ వెలుగులోకి తెచ్చింది. అసద్ పాలన ముగిసిన తర్వాత ఇప్పుడేం జరగనుందని కూడా ప్రశ్నిస్తోంది.

**మానవతాసాయం పేరుతో...**

రష్యా ప్రచార సాధనం ఆర్‌టీ 2024 అక్టోబరు1న ఓ ముఖ్యమైన వీడియోను ప్రసారం చేసింది. సిరియా కోస్తా ప్రాంతం లటకియాలోని ఎయిర్‌పోర్టు దగ్గర సాగుతున్న తంతును ఎలాంటి వ్యాఖ్యానాలు లేకుండా కెమెరా ఐదు నిమిషాల పాటు రికార్డు చేసింది.ఈ ప్రాంతం అసద్ అన్నయ్య బాసిల్ పేరుతో ఉండేది. 2015 నుంచి సిరియాలో మోహరించిన రష్యా సాయుధ దళాలకు ఇది ప్రధాన స్థావరం.ఎయిర్ పోర్టు పేరు చూపుతూ వీడియో మొదలవుతుంది. తర్వాత ఇరాన్ విమానయాన కంపెనీ ఖెష్మ్ ఫార్స్ ఎయిర్ లోగోతో ఉన్న బోయింగ్ రవాణా విమానం రన్ వే మీదకు వస్తుంది. తర్వాత విమానంలోని వస్తువులను దింపడం ఫుటేజ్‌లో కనిపిస్తుంది.విమానం నుంచి పెద్ద సంఖ్యలో సంచులను కిందకు దింపుతారు. రష్యా మిలటరీ డ్రెస్‌లో ఉన్నట్టుగా కనిపించే ఇద్దరు వ్యక్తులు ఈ ప్రక్రియను మొత్తం మొబైల్స్‌లో చిత్రీకరిస్తారు. సంచులను కత్తిరించి పచ్చని దుప్పట్ల కట్టలను కెమెరాకు చూపిస్తారు. అక్కడితో ఆ ఫుటేజ్ అయిపోతుంది.ఈ ప్రక్రియ ముగిసిన తరువాత జరిగిన సమావేశంలో శరణార్థులు, చెల్లాచెదురయిన వారి కోసం రష్యా పంపిన మానవతాసాయాన్ని సిరియా స్వాగతిస్తోందని ఒక అధికారి చెప్పారు.

**దుప్పట్లూ పేలతాయి...**

రష్యా హమీమిమ్ సైనిక స్థావరానికి దగ్గర ఉన్న గిడ్డంగిపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపిందని రెండు రోజుల తర్వాత అంతర్జాతీయమీడియా తెలిపింది. ఆ ఘటన జరిగిన తర్వాత చిత్రీకరించిన వీడియోలో మంటలను మాత్రమే కాకుండా పేలుడుకు కారణమయ్యే పదార్థాలను కూడా గుర్తించారు. ఆర్‌టీ ప్రసారం చేసిన వీడియోకు, ఆ తరువాత వైమానిక దాడులు జరగడానికి సంబంధముందని కొందరు భావిస్తున్నారు."దుప్పట్లు కూడా పేలతాయని ప్రతి ఒక్కరికీ తెలుసు" అని హమీమిమ్ వ్యవహారాల గురించి తెలిసిన ఒకరు పేరు చెప్పడానికి ఇష్టపడకుండా బీబీసీ దగ్గర విమర్శించారు.మానవతాసాయం పంపిణీ పేరుతో ఇరాన్, రష్యా మిలటరీ స్థావరం ద్వారా ఆ ఆయుధాలను సరఫరా చేస్తోందా అని అడిగినప్పుడు....ఆ వ్యక్తి ఇలా స్పందించారు. "నేనేం చెప్పాలని మీరు కోరుకుంటున్నారు? ఆ దుప్పట్లు ఎంత తీవ్రతతో పేలాయంటే హమీమిమ్‌ను పూర్తిగా తుడిచిపెట్టేశాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.సిరియాలోని రష్యా వైమానిక స్థావరం హమీమిమ్ లెబనాన్ కు ఇరాన్ ఎగుమతులకు కీలకమైన రవాణా కేంద్రం కాదని ప్రాంతీయ నిపుణుడు నికితా స్మాగిన్ అభిప్రాయపడ్డారు. ఇరాన్ ఉపరితల రవాణా సౌకర్యాలపై ఆధారపడిందని, దీనిని ఇజ్రాయెల్ తరచుగా లక్ష్యంగా చేసుకుందని స్మాగిన్ వివరించారు. ఈ దాడులు జరిగినప్పటికీ, రష్యా స్థావరాల మీదుగా కాకుండా ఎగుమతులు సిరియా లెబనాన్‌కు చేరుకున్నాయి. అయితే సిరియాలో అధికారం మారిన తరువాత ఈ మార్గాలన్నీ తక్కువ ప్రాధాన్యం ఉన్నవిగా మారాయి."ప్రస్తుతం ఇరాన్ ప్రభావం నుంచి సిరియా పూర్తిగా బయటపడింది. అయినా హమీమిమ్ ద్వారా రష్యా రవాణాను అనుమతిస్తే సిరియా కొత్త అధికారవర్గంతో ఒక ఒప్పందం చేసుకునే అవకాశాలను



గణనీయంగా తగ్గిస్తుంది" అని వివరించారు.

**బొమ్మల మాటున ఆయుధాలు**

రష్యన్లను మానవ కవచంగా... "హమీమిమ్ వైమానికస్థావరం దగ్గర ఆయుధాల రవాణాకు సంబంధించిన ఇరాన్ విమానాన్ని 2023 ప్రారంభంలో గుర్తించాం" అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ సరిత్ జెహావి చెప్పారు.ప్రస్తుతం ఆమె ఇజ్రాయెల్‌లో అల్మా రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ నిర్వహిస్తున్నారు."సిరియాలోని డమాస్కస్, అలెప్పో ఎయిర్‌పోర్టులపై ఇజ్రాయెల్ నిఘా ఉంది. దీంతో ఇరాన్ విమానాలు అక్కడ ల్యాండ్ అవ్వలేవు. దీనివల్ల వారు ప్రత్యామ్నాయాన్ని వెతుక్కున్నారు"అని జెహావి చెప్పారు.హమీమిమ్ ఎయిర్‌పోర్టు దగ్గరకు ఇరాన్ విమానాలు వస్తున్న తొలిరోజుల్లోనే ఆయుధాల రవాణాకు ఇది కేంద్రంగా మారవచ్చని తాము హెచ్చరించామని ఆమె తెలిపారు. ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా రష్యన్లను మానవకవచాలుగా ఉపయోగించుకుంటున్నారని ఆమె ఆరోపించారు.ఎక్కడ చూసినా పుర్రెలు, ఎముకలు.. ఆప్తుల ఆనవాళ్ల కోసం శ్మశానాల్లో గాలిస్తున్న సిరియా ప్రజలు.

**పిల్లల బొమ్మలతో పాటు ప్రాణాంతక ఆయుధాలు**

నవంబరులో ఐడీఎఫ్ దక్షిణ లెబనాన్‌లో చిత్రీకరించిన ఓ వీడియో ప్రసారం చేసింది. ఆ వీడియోలో బ్యాగులు, బాక్సులు, బొమ్మలతో నిండి ఉన్న గది కనిపించింది. యజమానులు హడావిడిగా వెళుతున్నారు. ఒక సైనికుడు నిల్చుని ఉన్నారు. తర్వాత కెమెరా ఆ గదిలో ఓ మూలకు మళ్లింది."మేం ఒక పిల్లల గదిలోకి వెళ్లాం" అని ఆ దాడిలో పాల్గొన్న వ్యక్తి చెప్పారు. ఆయన పేరు చెప్పడానికి ఇష్టపడలేదు."మేం గోడ పగలగొట్టాం. అప్పుడు అక్కడ మాకు మొదటిగా కనిపించింది రష్యా తయారుచేసిన ఆయుధాలు. వాటిలో కలషింకోవ్ రైఫిల్స్ మాత్రమే కాదు, కార్నెట్ యాంటీ టాంక్ మిస్సైల్ సిస్టమ్ వార్ హెడ్స్ కూడా ఉన్నాయి. ఇలాంటివి ఆ ప్రాంతంలోని వేరే ఇళ్లల్లో కూడా కనిపించాయి" అని ఆయన తెలిపారు."ఇలాంటి ఆయుధాలు ఐడీఎఫ్‌తో సంఘర్షణ కోసం కాదు...పట్టణాలపై దాడుల కోసం. ఐదారుగురికి సరిపడా ఆయుధాలు ప్రతి ఇంట్లో ఉన్నాయి. ఉగ్రవాదులు కార్నెట్ లాంచర్‌ను తీసుకుని ఆ బాక్సులు వదిలివేశారు. బీబీసీ ఫోటోల్లో ఇది కనిపిస్తోంది" అని ఆ సైనికుడు తెలిపారు.

సిరియా నుంచి ఆ ఆయుధాలను రోడ్డు మార్గంలో దక్షిణ లెబనాన్‌కు తరలిస్తుండొచ్చు.

సరిహద్దుల్లో ఉన్న దక్షిణ లెబనాన్‌లోని సెటిల్‌మెంట్ల నుంచి ఇజ్రాయెల్ పట్టణాలపై కార్నెట్ మిస్సైళ్లతో దాడి చేయవచ్చు.శరదృతువు సమయానికి ఈ మార్గాలను ఇజ్రాయెల్ వైమానిక బలగాలు లక్ష్యంగా చేసుకోవడంతో వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.కార్నెట్ క్షిపణుల పరిధి దక్షిణ లెబనాన్‌లోని సెటిల్‌మెంట్స్ నుంచి ఇజ్రాయెలీ పట్టణాపై ప్రయోగించేందుకు అనువుగా ఉంది.

**లెబనాన్ హిజ్బుల్లా చేతికి రష్యా ఆయుధాలు?**

సిరియా నుంచి లెబనాన్‌కు ఆ ఆయుధాలు వచ్చిఉండొచ్చని మాతో మాట్లాడిన సైనికుడు భావించారు. ఆ ఇళ్లల్లో ఐడీఎఫ్ సైనికులకు కనిపించిన సిరియా డబ్బు ఆ మాటలకు బలం చేకూర్చింది.అయితే ఈ ఆయుధాలపై ఉన్న స్టాంపులు, సీల్స్ పరిశీలించినప్పుడు అవి రష్యా ఆయుధాల ఎగమతి సంస్థ నుంచి వచ్చినట్టు తేలింది.అంటే కార్నెట్లను అధికారిక సంస్థకే విక్రయించినట్టు బీబీసీకి సమాచారమిచ్చిన వ్యక్తి చెప్పారు."ఈ పరిస్థితుల్లో మొదటగా గుర్తొచ్చేది సిరియా ఆర్మీ. ఇది అసద్‌కు చెందిన ఆర్మీ. దానికి లెబనాన్ హిజ్బుల్లాతో దగ్గరి సంబంధాలున్న సిరియా హిజ్బుల్లాతో సాన్నిహిత్యం ఉందని మనకు తెలుసు" అని ఆయన చెప్పారు.లెబనాన్‌లో ఐడీఎఫ్ గుర్తించిన రష్యా ఆయుధాలు సిరియా జాతీయ ఆర్మీ నుంచే వచ్చాయని పశ్చిమ దేశాల ఇంటెలిజన్స్ వర్గాలకు చెందిన పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ వ్యక్తి బీబీసీకి తెలిపారు.అసద్ పాలనా కాలం చివరి వరకు రష్యా ఆయుధాలను సిరియన్ హిజ్బుల్లాకు అందించేవారని స్మాగిన్ చెప్పారు. ఆ తర్వాత అవి లెబనాన్‌కు సరఫరా అయ్యేవని, రష్యా వాటి గురించి అసలు పట్టించుకునేది కాదని తెలిపారు.'ఆయుధాలు అలా సరఫరా అవుతున్నాయని వారికి తెలియదు. ఒకవేళ తెలిసినా వాళ్లు ఏమీ చేయరు" అని స్మాగిన్ తెలిపారు."2022వరకు ఇజ్రాయెల్‌తో సంబంధాలకు రష్యా చాలా ప్రాధాన్యమిచ్చేది. ఆ తర్వాతే హిజ్బుల్లాకు ఆయుధాల సరఫరాను బహిరంగంగా అనుమతించడం మొదలయింది" అని స్మాగిన్ చెప్పారు."తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ఇజ్రాయెల్ అభిప్రాయాలను రష్యా పట్టించుకోవడం మానేసింది. అయితే ఇప్పటికీ హిజ్బుల్లాకు రష్యా నేరుగా ఆయుధాలు సరఫరా చేస్తోందనడానికి ఎలాంటి ఆధారాలు లేవు"అని స్మాగిన్ తెలిపారు.

**సిరియాలో ఏం జరగనుంది?**

సిరియా ఆర్మీకి హిజ్బుల్లా సిరియాలో ఉన్న రష్యా బలగాలతో సమన్వయంతో పనిచేసేది. ఇజ్రాయెల్ దాడులతో జరిగిన నష్టంతో హిజ్బుల్లా బలహీనపడింది. బషర్ అల్ అసాద్ పాలన ఆకస్మికంగా ముగిసిపోవడానికి దారితీసిన కారణాల్లో ఇది కూడా ఒకటి.దీనికితోడు సిరియాలో మిగిలి ఉన్న ఆయుధాగారాలపై ఇజ్రాయెలీ ఎయిర్‌ఫోర్స్ తీవ్రంగా దాడులు చేస్తోంది. సిరియా ఆయుధాలలో దాదాపు 80శాతం వృధాగా మారాయి. కొత్త అధికారులు హిజ్బుల్లాకు ఆయుధాలు అందించాలని భావించినా, చాలా తక్కువగానే మిగిలాయి.ఇపుడు సిరియాలో అధికారం కూడా ఇరాన్‌ను శత్రువుగా చూసే సైన్యం వర్గాలకు బదిలీ అయింది. మరి సిరియాలోని రష్యా మిలటరీ స్థావరాలు, టెహ్రాన్ సరఫరాల భవితవ్యం ఏంటన్నది తేలాల్సి ఉంది.

# ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్‌తో యుక్రెయిన్ యుద్ధం ఆగుతుందా?

**యుక్రెయిన్ యుద్ధం ఒక్క ఫోన్‌కాల్‌తో ముగియదు.**



చర్చలు ఇప్పుడు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. యుద్ధం కచ్చితంగా ఎప్పుడు ఎలా ముగుస్తుందనే విషయంలో ఇంకా స్పష్టత లేదు.రష్యా అధ్యక్షుడు పుతిన్.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్ సంభాషణ తరువాత కొంతమేర దౌత్యపరమైన విజయం సాధించారు.మూడేళ్ల కిందట ఆయన ఇలాంటి పరిస్థితుల్లో లేరు. రాజకీయంగా అందరికీ దూరమయ్యారు.యుక్రెయిన్‌ను పూర్తిస్థాయిలో ఆక్రమించుకోవాలన్న పుతిన్ నిర్ణయం ఆయన్ను ఏకాకిగా మార్చింది.యుక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ భారీ మెజార్టీతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అంతర్జాతీయంగా రష్యాపై అనేక ఆంక్షలు విధించారు. తర్వాతి సంవత్సరం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది.పుతిన్‌పై అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడన్ "హంతక నియంత, దుండగుడు" అంటూ తీవ్ర విమర్శలు చేశారు.2022 ఫిబ్రవరిలో యుక్రెయిన్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని రష్యా ప్రారంభించిన తర్వాత పుతిన్, బైడన్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలూ జరగలేదు.అమెరికా అధ్యక్షుడు మారడంతో ఆ దేశ వైఖరిలో మార్పు వచ్చింది. భాషలో మార్పు తెచ్చింది.. అసలు రష్యా విషయంలో అమెరికా విధానం పూర్తిగా మారిపోయింది.యుక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు.ట్రంప్ రష్యాలో.. పుతిన్ అమెరికాలో పర్యటించే అవకాశం ఉందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.ట్రంప్‌ను రష్యాకు ఆహ్వానించారు పుతిన్.ఈ పర్యటన జరిగితే అమెరికా-రష్యా సంబంధాల్లో భారీ మార్పు వస్తుంది. అమెరికా అధ్యక్షుడు ఒకరు రష్యాలో పర్యటించక దశాబ్ద కాలం దాటిపోయింది.

**యుద్ధమా? రాజీయా - రష్యా అల్టిమేమ్...?**

చాలా రకాలుగా పుతిన్ ఇప్పటికే తాను కోరుకున్నది పొందారు. కీవ్, యూరప్ నేతలతో కాకుండా యుక్రెయిన్‌పై అమెరికాతో నేరుగా చర్చలు జరిపే అవకాశం లభించింది. ఇది అంతర్జాతీయ రాజకీయాల్లో తాను అగ్రభాగాన ఉండే అవకాశం కల్పించింది.అయితే రాజీపడడానికి పుతిన్ ఎంత మేర సిద్ధంగా ఉన్నారనేదానిపై స్పష్టత లేదు.చర్చలకు మాస్కో ఎప్పుడూ సిద్ధంగా ఉందని రష్యా అధికారులు చెబుతుంటారు. కానీ ఎప్పుడూ పుతిన్ శాంతి ప్రతిపాదన 2024 జూన్ గురించి మాట్లాడుతుంటారు. అది అల్టిమేటమ్ కన్నా ఎక్కువ అన్నట్టు భావిస్తుంటారు.ఈ ప్రణాళిక ప్రకారం తాను స్వాధీనం చేసుకున్న ప్రాంతాలన్నింటినీ రష్యా తన నియంత్రణలోనే ఉంచుకుంటుంది. దీంతో పాటు ఇప్పుడు యుక్రెయిన్ నియంత్రణలో ఉన్న కొంత భూమి కూడా కావాలంటోంది.దీంతోపాటు యుక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోకూడదు. రష్యాపై పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి.'రష్యా చర్చలకు సిద్ధంగా ఉంది. కానీ షరతులు వర్తిస్తాయి" అని ఈ వారం ప్రారంభంలో రష్యా న్యూస్‌పేపర్ ఒకటి తెలిపింది.'దౌత్యపరమైన భాష పక్కనపెడితే, దాన్ని కచ్చితంగా అల్టిమేటమ్ అనే అంటారు' అని ఆ పత్రిక పేర్కొంది.



తెలంగాణ సేన

శుక్రవారం 14 - 02 - 2025

## రోజూ 2 జీబీ డేటాతో బీఎస్ఎన్ఎల్ 365 రోజుల ప్లాన్

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం కొత్త ప్లాన్‌ను ఆవిష్కరించింది. సంస్థ యూజర్లకు దీర్ఘకాలిక సర్వీసు అందించే లక్ష్యంతో 365 రోజుల వ్యాలిడిటీతో ఆకర్షణీయమైన కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. రోజూ 2 జీబీ డేటాను అందించే ఈ ప్యాక్ సంవత్సరం పొడవునా ఇంటర్‌నెట్ అవసరమయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది.

**కొత్త ప్లాన్ వివరాలు..**

వాలిడిటీ: ఈ ప్లాన్ వాలిడిటీ 365 రోజులు. అంటే వినియోగదారులు ఒకసారి రీఛార్జ్‌తో ఏడాది పొడవునా నిరంతరాయ సేవలను పొందవచ్చు.రోజువారీ డేటా: వినియోగదారులకు రోజూ 2 జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ లిమిట్ అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 40 కేబీపీఎస్‌కు తగ్గుతుంది.

**ధర: ఈ ప్లాన్ ధర రూ.1515.**

**వాయిస్ కాల్స్ ఉండవు..**

ఈ ప్లాన్‌లో ప్రధానంగా డేటాపై దృష్టి సారించారు. ఇందులో ఉచిత వాయిస్ కాల్స్ లేదా ఎస్ఎంఎస్‌లు ఉండవు. అయితే బీఎస్ఎన్ఎల్ అపరిమిత వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ వంటి అదనపు ప్రయోజనాలతో ఇతర ప్లాన్లను అందిస్తోంది. ఏడాది పొడవునా స్థిరమైన ఇంటర్నెట్ అవసరమయ్యే విద్యార్థులు, ఉద్యోగులు, ఇతరులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్లాన్ ప్రవేశపెట్టినట్లు బీఎస్ఎన్ఎల్ పేర్కొంది.బీఎస్ఎన్ఎల్ విభిన్న ప్రయోజనాలతో ఇతర ప్లాన్లను కూడా అందిస్తుంది. రూ.1198 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల వాలిడిటీ ఉంటుంది. నెలకు 300 నిమిషాల ఉచిత కాల్స్, 3 జీబీ డేటా, 30 ఎస్ఎంఎస్‌లు, ఉచిత రోమింగ్ అందిస్తుంది. వినియోగదారులకు ఈ ప్లాన్ కోసం నెలకు రూ.100 వరకు ఖర్చు అవుతుంది. డేటా, వాయిస్ సర్వీసులు కావాలనుకునే వినియోగదారులకు ఇది అనుకూలంగా ఉంటుందని కంపెనీ పేర్కొంది.

## ఐపీఎల్ స్పాన్సర్‌షిప్ డీల్ దక్కించుకున్న రిలయన్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 పానీయాల విభాగంలో స్పాన్సర్‌షిప్ డీల్‌ను ముఖేశ్ అంబానీ ఆధ్వర్యంలోని రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ దక్కించుకుంది. అందుకోసం రిలయన్స్ దాదాపు రూ.200 కోట్లు వెచ్చించింది. గతేడాది ఈ స్పాన్సర్‌షిప్ హక్కులను కోకాకోలా సొంతం చేసుకుంది. పానీయాల విభాగంలో ఈ డీల్‌ను దక్కించుకోవడంతో రిలయన్స్‌కు చెందిన కంపాకోలా విక్రయాలు పెరిగి, దేశవ్యాప్తంగా ఆదరణ పొందుతుందని కంపెనీ భావిస్తుంది.వేసవిలో సేల్స్ పెంచుకోవాలని సాఫ్ట్‌డ్రింక్స్ కంపెనీలు ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టాయి. సరిగ్గా ఐపీఎల్ అదే సమయంలో ప్రారంభం కానుండడంతో దీన్ని ఆసరాగా చేసుకుని మరింత ముందుకుసాగాలని భావిస్తున్నాయి. అందులో భాగంగానే రిలయన్స్ ఈ స్పాన్సర్‌షిప్ హక్కులను దక్కించుకున్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. కంపా కోలాతో పాటు ఆర్‌సీపీఎల్ తన స్పోర్ట్స్ డ్రింక్ స్పిన్నర్, రాస్‌కిక్ గ్లూకో ఎనర్జీని టీ20 లీగ్ సందర్భంగా ప్రచారం చేస్తోంది.శ్రీలంక మాజీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్‌తో కలిసి రూపొందించిన 'స్పిన్నర్' ప్రమోషన్స్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ అనే ఐదు ఐపీఎల్ జట్లతో భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. రూ.10 ధర కలిగిన రాస్‌కిక్ గ్లూకో ఎనర్జీ కూడా ఈ టోర్నమెంట్‌లోనే అరంగేట్రం చేస్తోంది. ఐపీఎల్ 2025 కోసం టెలివిజన్, ఓటిటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి మొత్తం ప్రకటనల ఆదాయం గత సంవత్సరం కంటే 8-10% పెరుగుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇది సుమారు రూ.4,500 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నాయి.

## ఈపీఎఫ్ఓ వడ్డీరేటుపై త్వరలో నిర్ణయం

ఉద్యోగ భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 8 శాతానికి పైగా కొనసాగించే ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. ఇది గత సంవత్సరానికి ప్రకటించిన 8.25% రేటుకు దగ్గరగా ఉండనుంది. ఫిబ్రవరి 28న ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ఓ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని రిటైర్మెంట్ ఫండ్ బాడీ గణాంకాలను లెక్కలోకి తీసుకోనున్నారు. వీటన్నింటినీ లెక్కించి వడ్డీ రేటును నిర్ణయించడానికి ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ, ఈపీఎఫ్ఓ అకౌంట్స్ కమిటీ త్వరలో సమావేశం కానున్నాయని ఓ అధికారి తెలిపారు. సంబంధిత కమిటీలు వివరాలను రూపొందిస్తున్నాయని, గత సంవత్సరాలతో సమానంగా ఉండే వడ్డీ రేటును ప్రతిపాదించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ఓ పెట్టుబడులపై అధిక రాబడులు, సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెరిగినట్లు చెప్పారు. అదే సమయంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు అధికమయ్యాయని పేర్కొన్నారు.2023-24లో రూ.1.82 లక్షల కోట్ల విలువైన 4.45 కోట్ల క్లెయిమ్లను పరిష్కరించగా, 2024-25లో రూ.2.05 లక్షల కోట్ల విలువైన 5.8 కోట్ల క్లెయిమ్లను ఈపీఎఫ్ఓ ప్రాసెస్ చేసిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈపీఎఫ్ఓకు 6.5 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.1,07,000 కోట్ల ఆదాయంపై 8.25 శాతం వడ్డీని ఇచ్చింది. 2022-23లో రూ.11.02 లక్షల కోట్ల అసలు ఆదాయంపై 8.15 శాతం వడ్డీ రేటుపై రూ.91,151.66 కోట్ల ఆదాయం అందించింది. వడ్డీ రేటుకు సంబంధించిన తుది ప్రతిపాదనను ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) ఆమోదం కోసం సమర్పిస్తారు. ఒకసారి ఆమోదం పొందితే అధికారికంగా నోటిఫై చేసి చందాదారుల ఖాతాల్లో జమ చేయడానికి ముందు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి అవసరం అవుతుంది.

## లాభాల్లో స్టాక్‌మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:39 సమయానికి నిఫ్టీ 53 పాయింట్లు పెరిగి 23,101కు చేరింది. సెన్సెక్స్ 188 పాయింట్లు ఎగబాకి 76,368 వద్ద ట్రేడవుతోంది. గత నాలుగు సెషన్లలో నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు ఈ రోజు లాభాల్లో ట్రేడవుతున్నాయి.అమెరికా డాలర్ ఇండెక్స్ 107.83 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 74.4 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.6 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో మిశ్రమంగా ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.27 శాతం పడిపోయింది. నాస్‌డాక్ 0.03 శాతం పెరిగింది.విదేశీ ఇన్వెస్టర్ల భారీ అమ్మకాలతో కొన్ని నెలలుగా ఈక్విటీలు బేలచూపులు చూస్తుంటే.. దేశీ రిటైల్ ఇన్వెస్టర్లు 'తగ్గేదేలే' అంటూ కొత్త పెట్టుబడులతో పరిణతి చూపుతున్నారు. ఇన్వెస్టర్ల క్రమశిక్షణకు నిదర్శనంగా 'సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్' (సిప్) రూపంలో జనవరిలోనూ ఈక్విటీ పథకాల్లోకి రూ.26,400 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు డిసెంబర్ నెలలో వచ్చిన రూ.26,459 కోట్లతో పోలిస్తే కేవలం రూ.59 కోట్లే తగ్గాయి. ఇక జనవరి నెలలో అన్ని రకాల ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన నికర పెట్టుబడులు రూ.39,688 కోట్లుగా ఉన్నాయి.2024 డిసెంబర్ నెలలో వచ్చిన రూ.41,156 కోట్లతో పోల్చి చూస్తే 3.56% తగ్గినట్టు తెలుస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) జనవరి నెల గణాంకాలను తాజాగా విడుదల చేసింది. అన్ని మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని ఈక్విటీ పెట్టుబడుల విలువ డిసెంబర్‌తో చూస్తే 4% తగ్గి రూ.30.57 లక్షల కోట్లకు పరిమితమైంది. ఈక్విటీ, డెట్ ఇలా అన్ని రకాల నిర్వహణ ఆస్తుల విలువ జనవరి చివ రికి రూ.67.25 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ చివరికి ఈ విలువ రూ.66.93 లక్షల కోట్లుగా ఉంది.

# రిటైల్ ఇన్వెస్టర్లు తగ్గేదేలే...ఈక్విటీల్లోకి రూ.39,688 కోట్లు

**సిప్ రూపంలో రూ.26,400 కోట్లు**

**డెట్ ఫండ్స్‌లోకి రూ.1.28 లక్షల కోట్లు**

**జనవరి గణాంకాలు విడుదల చేసిన యాంఫి**



విదేశీ ఇన్వెస్టర్ల భారీ అమ్మకాలతో కొన్ని నెలలుగా ఈక్విటీలు బేలచూపులు చూస్తుంటే.. దేశీ రిటైల్ ఇన్వెస్టర్లు 'తగ్గేదేలే' అంటూ కొత్త పెట్టుబడులతో పరిణతి చూపుతున్నారు. ఇన్వెస్టర్ల క్రమశిక్షణకు నిదర్శనంగా 'సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్' (సిప్) రూపంలో జనవరిలోనూ ఈక్విటీ పథకాల్లోకి రూ.26,400 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు డిసెంబర్ నెలలో వచ్చిన రూ.26,459 కోట్లతో పోల్చితే కేవలం రూ.59 కోట్లే తగ్గాయి. ఇక జనవరి నెలలో అన్ని రకాల ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన నికర పెట్టుబడులు రూ.39,688 కోట్లుగా ఉన్నాయి.2024 డిసెంబర్ నెలలో వచ్చిన రూ.41,156 కోట్లతో పోల్చి చూస్తే 3.56% తగ్గినట్టు తెలుస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) జనవరి నెల గణాంకాల ను తాజాగా విడుదల చేసింది. అన్ని మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని ఈక్విటీ పెట్టుబడుల విలువ డిసెంబర్‌తో చూస్తే 4% తగ్గి రూ.30.57 లక్షల కోట్లకు పరిమితమైంది. ఈక్విటీ, డెట్ ఇలా అన్ని రకాల నిర్వహణ ఆస్తుల విలువ జనవరి చివ రికి రూ.67.25 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ చి వరికి ఈ విలువ రూ.66.93 లక్షల కోట్లుగా ఉంది.

### దీర్ఘకాల దృక్పథం..

"మార్కెట్లలో అస్థిరతలు నెలకొన్నప్పటికీ సిప్ రూపంలో రూ.26,400 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అస్థిరతల్లోనూ పెట్టుబడులు కొనసాగించేందుకు, సంపద సృష్టికి క్రమశిక్షణతో కూడిన దీర్ఘకాల విధానం అనుసరించే దిశగా ఇన్వెస్టర్లలో అవగాహనకు ఇక ముందూ మా ప్రయత్నాలు కొనసాగుతాయి"అని యాంఫి సీఈవో వెంకట్ చలసాని తెలిపారు. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని మొత్తం సిప్ ఆస్తుల విలువ రూ.13.12 లక్షల కోట్లుగా ఉంది. మొత్తం ఈక్విటీ నిర్వహణ ఆస్తుల్లో సిప్‌కు సంబంధించే 40 శాతానికి పైగా ఉండడం గమనార్హం. జనవరిలో కొత్తగా 30.7 లక్షల ఫోలియోలు (ఒక పథకంలో పెట్టుబడికి గుర్తింపు సంఖ్య) నమోదయ్యాయని, మార్కెట్ దిద్దుబాటు నేపథ్యంలో పెట్టుబడుల అవకాశాలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాస్తవ తెలిపారు. ఈక్విటీ నిర్వహణ ఆస్తుల విలువ 4 శాతం తగ్గడానికి మార్కెట్లలో ఆటుపోట్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూనియన్ బడ్జెట్ ముందు అప్రమత్తతను కారణాలుగా ఐటీఐ మ్యూచువల్ ఫండ్ సీఈవో జతిందర్ పాల్ సింగ్ పేర్కొన్నారు.

విభాగాల వారీగా..

సెక్టోరల్, థీమ్యాటిక్ ఫండ్స్ అత్యధికంగా రూ.9,016 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. డిసెంబర్‌లో ఇదే విభాగంలోకి రూ.15,331 కోట్ల పెట్టుబడులు రావడం గమనార్హం.

మిడ్‌క్యాప్ విభాగంలోకి రూ.5,148 కోట్లు వచ్చాయి. డిసెంబర్‌లో ఇదే విభాగం రూ.5,721 కోట్లను ఆకర్షించింది.

అస్థిరతలు కాస్త తక్కువగా ఉండే లార్జ్‌క్యాప్ విభాగంలోకి పెట్టుబడులు పెరిగాయి. డిసెంబర్‌లో రూ.2,010 కోట్లు రాగా, జనవరిలో రూ.3,063 కోట్లకు చేరాయి.

ఫ్లెక్సిక్యాప్ ఫండ్స్ సైతం అంత క్రితం నెలతో పోల్చితే జనవరిలో 20 %అధికంగా రూ.5,697 కోట్లను ఆకర్షించాయి.

డెట్ ఫండ్స్‌లోకి నికరంగా రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. డిసెంబర్‌లో ఈ విభాగం నుంచి రూ.1.27 కోట్లను ఉపసంహరించుకున్న ఇన్వెస్టర్లు జనవరిలో మళ్లీ అంతే మేర తీసుకొచ్చినట్టు కనిపిస్తోంది.

గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఈటీఎఫ్‌లు) ఇటీవలి కాలంలో ఎన్నడూలేనంత గరిష్ఠ స్థాయిలో రూ.3,751 కోట్లను ఆకర్షించాయి. ఇన్వెస్టర్లు సురక్షిత సాధనమైన బంగారంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించినట్టు స్పష్టమవుతోంది.

# తెలివైన బుర్ర



**ఏఐకి తగినట్టుగా దేశీయ సెమీ కండక్టర్ చిప్‌ల రూపకల్పనపై ఫోకస్**

**ఇప్పటికే 'శక్తి'మైక్రోచిప్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఇస్రో ఐఐటీ మద్రాస్**

మొబైల్ ఫోన్ల నుంచి స్మార్ట్ పరికరాల దాకా ఏది పనిచేయాలన్నా కంప్యూటర్ చిప్‌లు కంపల్సరీ. అందులోనూ కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాల కోసం వేగవంతమైన, సమర్థవంతమైన మైక్రో ప్రాసెసర్లు అవసరం. వాటి ని తగిన విధంగా ఉపయోగించుకోవడానికి, కృత్రిమ మేధను అనుసంధానం చేయడానికి లాంగ్వేజ్ మోడల్స్ కావాలి. ఇప్పుడు వీటన్నింటినీ దేశీయంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది.ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు కంపెనీలు కూడా ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాయి. స్మార్ట్ టెక్నాలజీపై కసరత్తు చేస్తున్నాయి. మైక్రో చిప్స్‌ను, అత్యంత శక్తివంతమైన సెమీ కండక్టర్లను రూపొందించి ఏఐ మేధోశక్తికి అనుసంధానం చేస్తున్నాయి. 2027 నాటికి అంతరిక్ష, వైద్య, విద్య, న్యాయ రంగాల్లో శరవేగంగా నాణ్యమైన సేవల ఒదించే ఏఐ ఆధారిత మాడ్యూల్స్ కూడా రూపొందుతున్నాయి.

**ఊపిరిపోస్తున్న పరిశోధనలు**

చిప్‌ల అభివృద్ధి, కృత్రిమ మేధ రంగంలో దిగ్గజ కంపెనీలే కాదు.. మన దేశంలో ఐఐటీ విద్యార్థులు, అంతరిక్ష పరిశోధకులు కూడా రంగంలోకి దిగారు. మద్రాస్ ఐఐటీ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా 'శక్తి' పేరిట చిప్‌ను, దాని ఆధారంగా పనిచేసే మైక్రో ప్రాసెసర్లను రూపొందించాయి. ఇప్పుడిప్పుడే ప్రాణం పోసుకుంటున్న ఈ ప్రాసెసర్లు అత్యంత శక్తివంతంగా పనిచేస్తాయని, అంతరిక్ష రంగంలో అద్భుత సాంకేతికత వినియోగానికి వీలుకల్పిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**లాంగ్వేజ్ మాడ్యూల్స్‌తోనూ..**

కృత్రిమ మేధలో కీలకమైన మైక్రో అండ్ స్మాల్ లాంగ్వేజ్ మాడ్యూల్స్‌ను ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, మహీంద్రా వంటి సంస్థలు రూపొందిస్తున్నాయి. నేరాల దర్యాప్తు, న్యాయ విభాగాలకు సంబంధించి ఇవి అద్భుతాలు సృష్టించగలవని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు పదేళ్లుగా కనిపించకుండా పోయిన వ్యక్తి.. చిన్ననాటి ఫోటో ఆధారంగా ఇప్పుడెలా ఉన్నాడు? ఆ వ్యక్తి ఏయే ప్రాంతాల్లో ఉండే అవకాశం ఉంది? అనే అంశాలను ఏఐ ఆధారంగా అంచనా వేయవచ్చు. కోట్లాది మంది వ్యక్తుల కదలికలను పసిగట్టి, గుర్తించగల టెక్నాలజీని ఇందులో పొందుపరుస్తున్నారు. ఇక ఏదైనా కేసులో న్యాయమూర్తి తీర్పు చెప్పే ముందు అలాంటి కేసుకు సంబంధించిన గతంలోని జడ్జిమెంట్లను క్రోడీకరించి అందించే మాడ్యూల్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు. మరోవైపు వైద్య రంగంలో శస్త్ర చికిత్సల సమయంలో స్మార్ట్ లాంగ్వేజ్ ద్వారా కణజాలాల స్థాయిలో స్కానింగ్ చేసి విలువైన సమాచారం ఇవ్వగల మాడ్యూల్ అందుబాటులోకి రానుంది. చికిత్స వంద శాతం విజయవంతంగా పూర్తయ్యేందుకు అవి సహకరించనుంది.

**మరింత మేధోమథనం జరగాలి..**

ఏఐలో కీలకమైన చిప్స్ తయారీ, లాంగ్వేజ్ మాడ్యూల్స్‌కు సంబంధించి తెలంగాణలో మరింత కృషి జరగాలని నిపుణులు చెబుతున్నారు. ఇంతకాలం సీఎస్‌సీ, ఇతర కంప్యూటర్ కోర్సులు చేసిన విద్యార్థులు.. ఎలక్ట్రానిక్స్ కోర్సులను చిన్నచూపు చూశారని, సెమీ కండక్టర్స్‌ను, ఏఐ ఆధారిత చిప్స్‌ను ఇప్పటికీ మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని గుర్తు చేస్తున్నారు. 2026 నాటికి మైక్రో చిప్స్, మినీ మైక్రో చిప్స్ అవసరం 60 శాతం పెరుగుతుందని, ఇప్పటి అవసరాల్లో భారత్ కేవలం 20 శాతమే సమకూర్చుకుంటోందని అంటున్నారు. అమెరికా ఆంక్షలు, చైనా డీప్‌సీక్ వ్యవహారం తర్వాత సొంతంగా మాడ్యూల్స్, మైక్రో చిప్స్ అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఏఐ, మారుతున్న టెక్నాలజీల నేపథ్యంలో తెలంగాణలో ఇంజనీరింగ్ సిలబస్‌లో మార్పులు అవసరమని ఉన్నత విద్యా మండలి భావిస్తోందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

**సెమీకండక్టర్స్ రూపకల్పనపై దృష్టిపెట్టాలి**

సాఫ్ట్‌వేర్ బూమ్ కారణంగా మనవాళ్లు సెమీ కండక్టర్లు, చిప్‌ల తయారీపై ఇంతకాలం దృష్టి పెట్టలేదు. ఇప్పుడా అవసరం ఏర్పడింది. ఏఐకి డేటా అందించే కమాండ్ సెన్సర్ల తయారీ వ్యవస్థలో ఎలక్ట్రానిక్స్ విద్యార్థుల పాత్ర కీలకం. ప్రభుత్వాలు కూడా సెమీ కండక్టర్ల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ రూపకల్పనకు అవసరమైన తోడ్పాటు అందించి.. యువతరాన్ని ప్రోత్సహించాలి. ఏఐ దూసుకొస్తున్న వేళ మన విద్యార్థుల పరిశోధనకు మంచి అవకాశం కల్పించాలి.డాక్టర్ కేపీ సుప్రీతి, కంప్యూటర్ సైన్స్ విభాగం అధికారి, జేఎన్‌టీయూహెచ్

**తోడ్పాటుకు 'ఏఐ' సరే.. తుది నిర్ణయం సరికాదు**

న్యాయవ్యవస్థలో కొత్త సాంకేతికత ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే దానికి పరిమితులు ఉండాలి. సాక్ష్యం, నేర దర్యాప్తు, పాత తీర్పుల తోడ్పాటు వంటి అంశాలకే ఏఐ పరిమితం అవ్వాలి. కేసుకు సంబంధించిన పూర్తి విచారణ, తీర్పులో మానవ మేధోశక్తి మాత్రమే పనిచేయాలి. అప్పుడే తీర్పులు వాస్తవికతకు అద్దం పడతాయి. ఏఐ ఎంత శక్తివంతమైంది అయినా దాన్ని న్యాయ వ్యవస్థలో పరిమితంగానే వాడాలి.

## స్టార్‌లింక్ సేవలను ధ్రువీకరించిన మస్క్




శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందిస్తున్న స్టార్ లింక్ తన సర్వీసులు విస్తరించినట్లు పేర్కొంది. తాజాగా భూటాన్‌లో కంపెనీ సేవలు ప్రారంభించినట్లు సంస్థ సీఈఓ ఎలాన్‌మస్క్ ధ్రువీకరించారు. స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను భూటాన్‌లో 2024 డిసెంబర్‌లో ప్రారంభించినట్లు మస్క్ ఫిబ్రవరి 11, 2025న తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ద్వారా పేర్కొన్నారు. సంప్రదాయ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో నెట్ సేవలందించాలని స్టార్‌లింక్ లక్ష్యంగా పెట్టుకుంది.

### ధరలు ఇలా..

భూటాన్ సమాచార శాఖ స్టార్‌లింక్ ప్రణాళికలకు బేస్ ధరను నిర్ణయించింది. రెసిడెన్షియల్ లైట్ ప్లాన్ నెలకు సుమారు రూ.3,000 నుంచి ప్రారంభమవుతుంది. ఇది 23 ఎంబీపీఎస్ నుంచి 100 ఎంబీపీఎస్ వరకు డేటా స్పీడ్‌ను అందిస్తుంది. స్టాండర్డ్ రెసిడెన్షియల్ ప్లాన్ నెలకు రూ.4,200గా ఉంది. ఇందులో అపరిమిత డేటాను అందిస్తున్నారు. 25 ఎంబీపీఎస్ నుంచి 110 ఎంబీపీఎస్ డేటా స్పీడ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ ధరలు స్థానిక టెలికాం ఆపరేటర్లు అందించే రేట్ల కంటే అధికంగా ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంతాల్లో స్టార్‌లింక్ అందించే కనెక్టివిటీ చాలా కీలకమని కొందరు భావిస్తున్నారు.

### భారత్‌లో ఇలా..

భారత్‌లో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు సంబంధించిన షరతులను స్టార్‌లింక్ అధికారికంగా ఇప్పటికే అంగీకరించింది. ఇక్కడ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్ పొందడానికి భారత ప్రభుత్వం విధించిన నియమాలకు కట్టుబడి ఉంటానని తెలిపింది. స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశించేందుకు ఇది కీలక పరిణామమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. భారత ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ మొత్తం యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఈ సమాచారాన్ని నిర్ధారించుకోవాలి. దీనికి స్టార్‌లింక్ అంగీకరించింది.

# మొబైల్ ఇంటర్నెట్ కోసం నెలకు రూ. 50వేలు!

ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్‌లో మరో సమస్య తలెత్తింది. ఇంటర్నెట్ వేగం బాగా తగ్గిపోతోంది. ఇది రోజువారీ కార్యకలాపాల మీద ప్రభావం చూపిస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అక్కడి ప్రభుత్వం శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. ఇది త్వరలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం.పాకిస్తాన్ ప్రభుత్వం శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసుకు ఆమోదం తెలిపితే.. దానికయ్యే ఖర్చును అక్కడి ప్రజలు భరించగలరా? అనేది ఇప్పుడు ప్రశ్న. ఎందుకంటే.. శాటిలైట్ మొబైల్ ప్యాకేజీ ధర నెలకు ఏకంగా 50000 రూపాయలు. ఈ ధరతో ప్యాక్ కొనుగోలు చేస్తే ఇంటర్నెట్ స్పీడ్ 50 నుంచి 250 మధ్య ఉంటుందని తెలుస్తోంది. అయితే హార్డ్‌వేర్ కోసం మరో 120000 పాకిస్తానీ రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ధరకు ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయవచ్చు.మనం రెసిడెన్షియల్ ప్యాకేజీ ప్లాన్ విషయానికి వస్తే.. దీనికోసం నెలకు 35 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది. హార్డ్‌వేర్ కోసం ఒకేసారి దాదాపు



110000 పాకిస్తానీ రూపాయలు చెల్లించాలి. అయితే శాటిలైట్ ఇంటర్నెట్ బిజినెస్ ప్యాక్ ధర 95వేల రూపాయలు. ఈ ప్లాన్ ద్వారా యూజర్ 100-500 స్పీడ్ నెట్ పొందవచ్చు. దీని హార్డ్‌వేర్ కోసం 220000 పాకిస్తానీ రూపాయలు ఖర్చు చేయాలి.ఇంటర్నెట్ వేగం తగ్గడానికి కారణం పాకిస్తాన్‌లో ఇంటర్నెట్ వేగం తగ్గడానికి ప్రధాన కారణం.. సెన్సార్‌షిప్ అని చెబుతున్నారు. అయితే ప్రభుత్వం జలాంతర్గామి కేబుల్స్ కత్తిరించడం వల్ల ఇంటర్నెట్ వేగం తగ్గిందనే కారణమ్ కూడా వినిపిస్తోంది. ఈ సమస్యను నెమ్మదిగా ఇంటర్నెట్ వేగం సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం ఉపగ్రహ ఇంటర్నెట్ సేవను ప్రారంభించడానికి కృషి చేస్తోంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332